నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 16, మే 2023 16 పేజీలు



## కమనీయంగా గంగమ్మ తల్లి జాతర



భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు, భక్తులు

అమ్మవారిని తరించిన భక్తులు

2లో...

# ఇంటర్మీడియెట్ అడ్మిషన్లు ప్రారంభం



- 10 పాసైన విద్యార్థుల వివరాల సేకరణ
- ఈ నెలాఖరు నాటికి పూర్తి కానున్న అడ్మిషన్ల ప్రక్రియ
- గ్రామాల్లో ప్రచారానికై లెక్చరర్ల సమాయాత్తం



నడిగూడెం, ప్రభాతవార్త : వేసవి సెలవుల అనంతరం జూన్ 1న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ఒకవైపు పదవ తరగతి ఫలితాలు, మరోవైపు ఇంటర్మీడియెట్ ఫలితాలు, ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. మరో 15 రోజుల్లో జూనియర్ కళాశాలలు పున:ప్రారంభం కానున్న నేపధ్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్ ప్రధమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. నేరుగా విద్యార్థులు అడ్మిషన్ కావచ్చు. ఆయా కళాశాలల్లో సిబ్బంది అందుబాటులో ఉండి అడ్మిషన్లు ఇస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలు ఆశాజనకంగా

2వపేజీలో...

## ముడుపులు చెల్లిస్తేనే ధాన్యం తూకం

- కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ఇష్టారాజ్యం
- ధాన్యం కుప్పల వద్ద రైతుల పడిగాపులు



చింతపల్లి, ప్రభాతవార్త : ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు కావడంలేదు. చింతపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రంలో పెద్ద ఎత్తున ధాన్యం నిలువలు ఉన్నా కొనుగోలు చేయడంలేదు. ముడుపులు చెల్లించిన వారి ధాన్యాన్ని మాత్రమే అప్పటికప్పుడు తూకం వేస్తున్నారని రైతు ఆరోపించారు.డబ్బులు ఇవ్వలేని రైతులు రోజుల తరబడి ధాన్యానికి కాపలా కాస్తూ నిరీక్షిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. తేమ,తాలు పేరుతోమిల్లర్లు కొర్రీలు పెడుతూ ఐకెపి కేంద్రంనుండి వెళ్లిన లారీలను దిగుమతిచేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆంధోళన వ్యక్తం చేశారు.యుద్ద ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాల్సిన నిర్వాహకుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో

2వపేజీలో...

## దళిత మహిళ అయినందునే అడుగడుగునా అవమానం

- ఎంఎల్ఏ ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- వేములపల్లి ఎంపిపి సునీత



వేములపల్లి, ప్రభాతవార్త : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత మహిళను అయినందునే మిర్యాలగూడ ఎంఎల్ఏ నల్లమోదు భాస్కర్‌రావు ప్రభుత్వ ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ తనను అడుగడుగునా అవమానిస్తున్నారని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో

2లో...

## ఇంటర్మీడియెట్ అడ్మిషన్లు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో పదవ తరగతిలో 89 శాతం ఫలితాలు సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించారు. రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా అడ్మిషన్లు ఇస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ పరిధిలో 54 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎనిమిది సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు, 9 మోడల్ స్కూల్స్, 18 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, మూడు గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలు, నాలుగు మహాత్మ జ్యోతిబా పూలే బీసి గురుకుల కళాశాలలు, నాలుగు మైనార్టీ గురుకుల కళాశాలలు, ఒకటి రెసిడెన్షియల్ గురుకుల ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఎంపి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఎంఇసి తదితర రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా కోర్సులైన క్రాప్ ప్రొడక్షన్, ఓ.ఎ, ఈటీ, ఏఈటీ, ఎంఎల్టి, ఎంపిహెచ్‌డబ్ల్యు, ఫిజియోథెరపీ, డెయిరీ తదితర కోర్సులు ఉన్నాయి. ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల యాజమాన్యం పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే అడ్మిషన్లకై ప్రచారం నిర్వహించారు. పది పరీక్షలు రాసిన విద్యార్థుల వివరాలను సేకరించి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేర్పించేందుకు ముందుగానే చర్యలు తీసుకున్నారు. స్కాలర్‌షిప్‌లు కూడా మంజూరు చేయిస్తామని పలు హామీలిచ్చి విద్యార్థులను జాయిన్ చేయించుకున్నారు. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కూడా ముందు జాగ్రత్తగా జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు అడ్మిషన్లకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులంతా ప్రైవేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలల్లో చేరితే తమ పరిస్థితి ఏమిటనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు అడ్మిషన్లపై దృష్టిసారించారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సులు బోధించే కాంట్రాక్టు లెక్చరర్ ఏళ్ల తరబడి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారు చేసిన పోరాటానికి సార్థకత చేకూరింది. సర్వీస్ క్రమబద్ధీకరించడంతో వారి బాధ్యత కూడా పెరిగింది. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం ఆయా కోర్సుల్లో విద్యార్థులు సరిపడా లేకపోతే బోధించే లెక్చరర్లు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. విద్యార్థులు జాయిన్ కాకపోతే వారి పోస్టులకు కూడా ఎసరు వచ్చే అవకాశాలు లేకపోలేదు. దీంతో వారు కూడా కోర్సుల్లో విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. డీఐఈవో, ప్రిన్సిపాల్స్ ఆదేశాల మేరకు జూనియర్ లెక్చరర్లు పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను సేకరిస్తూ ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు. కెజిబివి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్ కళాశాలలు, మోడల్ స్కూల్స్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు విద్యార్థులు ఇష్టపడతారు. హాస్టల్ సౌకర్యం ఉండడంతో వాటిల్లో సీట్లు నిండిపోతాయి. కొన్ని సందర్భాల్లో సీట్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుంది. ఎటు తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు లెక్చరర్లు శ్రమ తీసుకోక తప్పదు. ఈ నేపథ్యంలోనే ఇంటర్ బోర్డు గత మూడేళ్లుగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఉచితంగా టెక్స్ట్ బుక్స్‌ను విద్యార్థులకు అందజేస్తున్నారు. సైన్స్ విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు లెక్చరర్స్‌తో ఎంసెట్ శిక్షణ ఇప్పించి విద్యార్థులు సీట్లు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాకుండా ఎన్ఎస్ఎస్ యూనిట్‌లను ఏర్పాటు చేసి శీతాకాల శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్‌లను కూడా అందజేస్తున్నారు. కళాశాలల్లో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించి రాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పక్కా భవనాలు ఉన్నాయి. సరిపడా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల సంఖ్యను కూడా పెంచుకునేందుకు లెక్చరర్లు కృషి చేస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తిగావించి జూన్ 1 నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఏ రోజు జరిగిన అడ్మిషన్ల వివరాలు నోటీస్‌పై బోర్డుపై ఉంచాలి. జిల్లా అధికారులకు తెలియజేయాలి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మనుగడ సాధించాలంటే విద్యార్థుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాజీవ్ స్వగృహ శ్రీ వల్లిటౌన్ షిప్ ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు ఐదవ విడత భౌతిక వేలం

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** రాజీవ్ స్వగృహ శ్రీ వల్లిటౌన్ షిప్ ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు జూన్ 5వ తేది నుండి 10వ తేది వరకు ఐదవ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. నియమ నిబంధనలు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు మే 25న ప్రీబిడ్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. నేటి ప్లాట్‌లు, సెమి ఫినిష్ గృహాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో భౌతిక వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు విడతలుగా నిర్వహించిన వేలం తర్వాత మిగిలిన 60 ఓపెన్‌ప్లాట్‌లు, 208 పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ ప్లాట్లకు చదరపు గజానికి రూ. 6వేలు,పాక్షిక నిర్మాణం అయిన గృహాలునిర్మాణ దశలు అనుసరించి చదరపు గజంకు రూ.6వేలు నుండి రూ. 10,500 అప్‌సెట్ (కనిష్ట) ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అరుదైన అవకాశం అని ఎటువంటి చిక్కులు లేని ఓపెన్ ప్లాట్లను సొంత చేసుకోవాలనే ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ భౌతిక వేలంలో పాల్గొనే వారు రూ. 10వేలు ఈ.యండి. జిల్లా కలెక్టర్ పేరున చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫీన సెల్ 9154339209ని సంప్రదించాలని కోరారు.

## దళిత మహిళ అయినందునే అడుగడుగునా అనుమానం

మొదటి పేజీ తరువాయి



ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సిఎంకప్ 2023 గ్రామీణ క్రీడా పోటీల నిర్వహణ కమిటీకి ఎంపిపిని అధ్యక్షురాలిగా నియమించ చడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో కనీసం నేను ఎంపిపి అనే ధ్యాస లేకుండా అధికార పార్టీ నాయకులను వెంటబెట్టుకొని క్రీడాపోటీలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమో ఎంఎల్ఏనే సమాధానం చెప్పాలన్నారు. ఇదే మొదటిసారి కాదని గతంలో పలుమార్లు ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. మండల పరిధిలో సహకార సంఘం ధాన్యం కొనుగోలు, కంటివెలుగు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపిపిని పిలవకుండా అధికార పార్టీ నేతలు ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం జరిగిందన్నారు. తాను ప్రతిపక్షానికి చెందిన దళిత ఎంపిపి కావడం వల్ల ఏంచేస్తుందనిలే అని చులకనగా అడుగడుగునా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయమై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈసమావేశంలో ఆమె వెంట వైస్‌ఎంపిపి పాదూరి గోవర్ధని, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పట్టుల కృపయ్య ఉన్నారు.

## ముడుపులు చెల్లిస్తేనే ధాన్యం తూకం

మొదటి పేజీ తరువాయి

రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. మిల్లర్లతో మాట్లాడి త్వరితగతిన దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదంతా ఒక ఎత్తయితే ధాన్యం తేమ శాతం 17వస్తేనే ధాన్యం కొనుగోలు చేయాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి 60శాతంమ్యాచర్ వచ్చిన ధాన్యాన్నిసైతం కాంటాలు వేస్తున్నారని ,కొనుగోలు కేంద్రాలవద్ద రోజుల తరబడి నిరీక్షిస్తున్నా కొనుగోలు చేయని అధికారులు కాసులు చెల్లిస్తే అప్పుడే వచ్చిన ధాన్యాన్ని సైతం కాంటా వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడంలేదన్న చందంగా అధికారుల తీరు ఉందని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముడుపుల వ్యవహారానికి స్వస్తిపలికేలా , రైతులను నిండా ముంచుతూ దళారీలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

ఐకెపి సెంటర్‌కి ధాన్యం తెచ్చి ఇప్పటికి 20రోజులు గుడుస్తున్నా తేమ ఉందన్న సాకుతో రాత్రింబవళ్లు నరీక్షిస్తున్నా పట్టించుకోవడంలేదు. ఒక రైతు వద్ద 4వేల రూపాయలు కొనుగోలు చార్జి,కాంటావేయడానికి హామాలీలకు 3వేలు మొత్తం 7వేల రూపాయలు చెల్లిస్తే 60శాతం మ్యాచర్ వచ్చినా, ధాన్యం వచ్చిన ఒక్కరోజుకే కాంటా వేస్తున్నారు.

**మిడిదొడ్డి హరీష్ (రైతు ,వింజమూరుగ్రామం)**

ధాన్యం తెచ్చి నెల గడుస్తున్నా లారీలు రావడంలేదని కాంటాను 5రోజులుగా నిలుపుదల చేశారు. ఉదయం 7గంటలకే అధికారులు రైతువద్ద డబ్బులు తీసుకుని తేమ , తాలు చెక్ చేయకుండా ధాన్యం ఎలా ఉన్నా కాంటాలు వేస్తున్నారు. ఆధాన్యం తేమ శాతం చూడగా 61.2 వచ్చిందని, 20శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడంలేదు. జిల్లా అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలి.........

**దొంతం విష్ణువర్ధన్‌రెడ్డి(వింజమూరు)**

# కమనీయంగా గంగమ్మ తల్లి జాతర

### భారీగా హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రజలు,భక్తులు

### అమ్మవారిని తరించిన భక్తులు





**కట్టంగూర్, మే 15 ప్రభాతవార్త :** యాదవులు ఆరాధ్యదైవమైన గంగమ్మతల్లి ఉత్సవాలను సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని నల్లగొండరోడ్డులో గల శ్రీగంగదేవమ్మ ఆలయం వద్ద అమ్మవారి జాతర సోమవారం కన్నుల పండువగా కొనసాగింది. ఈసందర్భంగా తెల్లవారుజాము నుంచే డప్పు చప్పుళ్ళ, భేరీయోతల నడుమ మహిళలు గంపలు, బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై గంగదేవమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యువకులతో కలిసి భేరి చప్పుళ్ళ చేస్తూ అందరిని అబ్బురపరిచారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పూలమాలలు వేశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో, పసిడి పంటలతో చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోగుల నర్సింహ,పిఎసిఎస్ ఛైర్మన్ నూక సైదులు, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహయాదవ్, స్థానిక సర్పంచి చెనగాని సతీష్, మాజీ ఎంపిటిసి గట్టిగార్ల సత్తయ్య,పెద్ది ఫౌండేషన్ ఛైర్మన్ పెద్దిబాలనర్సింహగౌడ్, ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మంగదుడ్ల శ్రీనివాస్,యాదవ కుల పెద్దలు ముక్కాముల సత్తయ్య, ముక్కాముల వెంకన్న, సుంకబోయిన గంగాధర్, సుంకరబోయిన శ్రీనివాస్, ముక్కాముల యాదయ్య, ముక్కాముల రాములు, ముక్కాములు శేఖర్, ముక్కాముల మల్లయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు సుంకరబోయిన శంకర్, ముక్కాముల శ్రీను, ముక్కాముల లింగస్వామి, సుంకరబోయిన లక్ష్మణ్, సుంకరబోయిన వేణు, ముక్కాములు అశోక్, ముక్కాముల శ్రీశైలం,ప్రభాకర్, ముక్కాములు చిరంజీవి, సుంకరబోయిన మహేష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆలయంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య తదితరులు వేర్వేరు హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం కొండేటి మల్లయ్య రూ.50,116 లను ఆయన విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి నియోజకవర్గ ప్రతినిధి సుంకరబోయిన నర్సింహయాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు ముక్కాముల శేఖర్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి

**కోదాడ రూరల్, మే 15 (ప్రభాతవార్త)**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సీఎం కప్ 2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో,



వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవిత రాధారెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, నాయకులు వెంపటి మధుసూదన్, కౌన్సిలర్లు ఖదీర్‌భాష, వంటిపులి రమా శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయశ్రీ, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ సురేష్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

**నడిగూడెం, మే 15 (ప్రభాతవార్త)**



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన కొండా వెంకటసత్యనారాయణ గుప్తా - పద్మావతి దంపతులు రూ. 25 వేలు విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

**నడిగూడెం, మే 15 (ప్రభాతవార్త)**

తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం నడిగూడెంలో మండల స్థాయి సీఎం కప్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ కప్ నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈవో లింగారెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్



సయ్యద్ ఇమామ్, ఉపసర్పంచ్ నసీమా, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, పిఆటిలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, టిఆర్ఎస్ నాయకులు బడేటి చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, జలీల్, అనంతుల ఆంజనేయులు, వెంపటి మధుసూదన్, కాసాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఒకరు

**మునగాల, మే 15 (ప్రభాతవార్త)**



అగ్ని ప్రమాదంలో ఇకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన శ్యామకూరి సూర్యం(55) వరి కొయ్యలకు నిప్పంటించే క్రమంలో తిరిగి ఆయన మంట పెట్టిన దిశగా గాలి వీచడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి అగ్నికి ఆహుతై మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**మునగాల, మే 15 (ప్రభాతవార్త)**

గంగమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంపటి భీష్మారావు, గ్రామశాఖ అధ్యక్షుడు వీరబోయిన గురవయ్య యాదవ్, బొల్లం రాజశేఖర్, బెల్లంకొండ ఉపేందర్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపిపి

**మునగాల, మే 15 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సోమవారం ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎదగాలన్నారు. అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జవహర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు, పిఇటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి ఎత్తుకున్న రామబంటు హనుమాన్ మాలధారులు

**కోదాడ టౌన్, మే 15 (ప్రభాతవార్త)**



హనుమాన్ మాల ధరించిన స్వాములు 41 రోజుల దీక్ష కావడంతో సోమవారం బాలాజీనగర్‌లో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వాములు ఇరుముడి ఎత్తుకుని కొండగట్టు ఆంజనేయస్వామికి సమర్పించేందుకు బయలుదేరారు. స్వాములు 41 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో, నిష్టతో, ఉపవాసాలతో కోరుకున్న కోరికలు నెరవేర్చే ఆంజనేయస్వామి మాల ధరించడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా పదవ తరగతిలో ఉత్తీర్ణురాలైన చిన్నారి కంచుకొమ్ముల ప్రవంతి ఆంజనేయస్వామి వారికి పట్టు వస్త్రాలు, ఇరుముడి స్వాముల ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నరసింహ, నేలచర్ల అజయ్‌కుమార్, నాగరాజు, జానకి రామారావు, బాల్‌రెడ్డి, భాస్కర్, తారక శ్రీరామ్, గుంజ వీరన్న, కంచుకొమ్ముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రంథాలయాల స్థాపనకు కృషి చేద్దాం

**మునగాల, మే 15 (ప్రభాతవార్త)**

అన్ని గ్రామాల్లో గ్రంథాలయాల స్థాపనకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని డిఎస్పీ అమరగాని కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ఆత్మీయ ప్రవాస సమితి సత్కార సభకు ఆయన స్వాగతోపన్యాసం చేసి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా బయట నివాసముంటున్న కోదాడ వ్యాప్తవ్య లందరూ ఒకేతాటిపైకి రావాలన్నారు. ప్రతి ఒక్కరు స్వగ్రామం, కోదాడ ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అమరగాని ఫౌండేషన్‌తో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడు తున్న డిఎస్పీ అమరగాని కృష్ణయ్యను ఆత్మీయ సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## తెల్లబెల్లిలో హనుమాన్ శోభాయాత్ర

**నడిగూడెం, మే 15 (ప్రభాతవార్త)**

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో హనుమత్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల గుండా నినాదాలు చేస్తూ శోభాయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, రౌతు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కనగల్, మే 15 (ప్రభాతవార్త)**



మండల కేంద్రానికి చెందిన కురెంద ప్రదీప్(31) మద్యానికి బానిసై ఆదివారం రాత్రి ఇంట్లోకి ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రదీప్ భార్య కాపురానికి రాకపోవడంతో తల్లి వద్ద ఉంటున్నాడు. గత ఐదు సంవత్సరాలుగా మద్యానికి బానిస అయిన ప్రదీప్ గతంలో రెండుసార్లు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడన్నారు. ఈ క్రమంలో మరోమారు ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చి అందరూ పడుకున్న తరువాత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతుని తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎంపిపి



**నాగారం 15 (ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని నాగారం మండల ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, ఎంఈఓ బాలునాయక్, ఎంపిఓ ధారా శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, పిఈటిలు నవీన్, కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన జెపిఎస్, ఓపిఎస్‌లు



**శాలిగౌరారం 15 (ప్రభాతవార్త**

గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న జెపిఎస్, ఓపిఎస్‌లు సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్యకు జాయినింగ్ లేటర్లు ఇచ్చి విధుల్లో చేరుతున్నట్లు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడం ద్వారా తామంత విధుల్లోకి చేరుతున్నట్లు ప్రకటించారు. శాలిగౌరారం మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో 18 మంది జెపిఎస్‌లు, ఇద్దరు ఓపిఎస్‌లు, నలుగురు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరేందర్, సయ్యద్ జాన్, వెంకన్న, బాలరాజు, అంజలి, వాణి, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**శాలిగౌరారం 15 (ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని శాలిగౌరారం వైస్ ఎంపిపి కందుల అనిత అన్నారు. సోమవారం మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్లో సిఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం వారిలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సిఎం కప్-2023 క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ సుధాకర్, ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్





**మోతె, మే 15, (ప్రభాతవార్త:**

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడలు నిర్వహిస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మోతె మండలంలోని మామిళ్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు క్రీడాకారులకు పూర్వ వైభవం తెచ్చారని, క్రీడలను సాధన చేసేందుకు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, పాఠశాల్లో క్రీడా సామాగ్రిని కల్పించి పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుతున్నామన్నారు. క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ వెంకటాచారి, మండల విద్యాధికారి గోపాలరావు, మండల యూత్ అధ్యక్షులు పాషా, సర్పంచ్ ఎల్లయ్య, రమేష్, మహేందర్, సాద్య, నరేష్, వెంకన్న, క్రీడాకారులు, ఉపాధ్యయులు ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్పు యువజన క్రీడలు ప్రారంభం



**పెన్‌పహాడ్, మే 15, (ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ ఆశ్రమ పాఠశాల ఆవరణంలో మండల స్థాయి సీఎం కప్పు యువజన క్రీడలు కబడ్డీని ఎంపీపీ నెమ్మాది బిక్షం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం చేకూరి దేహము దారుడ్యం పెంపోదుతుందని అన్నారు. గ్రామాల్లోని క్రీడాకారులు ఈ క్రీడలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్రీడలు ఈ నెల 17 వరకు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరి రావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ రవి, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, ఎంపీఓ నరేష్, ఎస్ఓ ఆశియా జబీన్, ఈసీ ఎక్స్వామి, సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు ఒగ్గు గోపి, ఊరుకొండ రాధాకృష్ణ, గుడిపూరి రవి, రమచంద్రారెడ్డి, రవీందర్ నాయక్, క్రీడాకారులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై ప్రత్యేక శిక్షణ



**శాలిగౌరారం 15 (ప్రభాతవార్త**

కార్డియో పల్మనరీ రీసుటేషన్ (సిపిఆర్) పై విస్తృత అవగాహన పెంపొందించుకోవడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడుకోవచ్చునని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని ఫ్రంట్ లైన్ వర్కర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ జీవనశైలి మారడం, ఒత్తిడితో కూడిన జీవితం వల్ల గుండెపోటు సంభవించిన వ్యక్తికి క్షణాల్లో సిపిఆర్ ప్రక్రియ చేపడితే కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గుండె నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్లనే గుండెపోటుకు గురవుతున్నారని ఇలాంటి సందర్భంలో సిపిఆర్ చేయడం వల్ల నాళాల్లోకి రక్త సరఫరా సక్రమంగా జరుగుతుందని ఫలితంగా గుండె కొట్టుకోవడం ప్రారంభమవుతుందని తెలిపారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**పెన్‌పహాడ్, మే 15, (ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన సునావత్ లవకుశ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతుండగా పదో తరగతి బ్యాచ్‌మెంట్ తన స్నేహితులు సహృదయంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అతనికి అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తన తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం అందించిన ఎంతో గొప్పతనం అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సిలువేరు ఉదయ్, పేరాల శేఖర్, ఎడవెల్లి సతీష్, గండికోటఉదయ్, మధు, వినోద్, బిక్షం, మురళి, సతీష్, సంపత్ పాల్గొన్నారు.

## విధులలో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**పెన్‌పహాడ్, మే 15, (ప్రభాతవార్త:**



గత 4 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అవుట్ సోర్స్ పంచాయితీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ గత నెల 28 నుండి ఈ నెల 13వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు గత 16 రోజులుగా నిర్వదిన సమ్మె చేయడం జరిగిందని శనివారం సమ్మె విరమించి సోమవారం విధుల్లో చేరినట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు దారావత్ రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెని గుర్తించిన ప్రభుత్వం 13న రాత్రి 8 గంటలకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి యార్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర సంఘం నాయకులను పిలిచి తమ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అతి త్వరలో మమ్మల్ని రెగ్యులర్ చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున ప్రజాశ్రేయస్సు, ముఖ్యమంత్రి హామీ మేరకు గత 16 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. సోమవానం నుండి పెన్‌పహాడ్ మండలంలో ఉన్న 23 మంది జూనియర్, ఔటసోర్స్ పంచాయితీ కార్యదర్శులు విధులకు హాజరైయ్యారని తమ నిరవదిక సమ్మెకు సహకరించిన అందరికీ దన్యవాదాలు తెలియజేశారు.

## స్థలాన్ని గ్రామానికి డొనేట్ చెయ్యలేదు

**పెన్‌పహాడ్, మే 15, (ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో డ్రైనేజీ సమస్యపై ఆదివారం గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తీసుకొచ్చిన సమస్యలో తాము గ్రామానికి కొంత స్థలాన్ని డొనేట్ చేసినట్లు కొన్ని ప్రచార మద్యమాల్లో వచ్చిన వార్తలో వాస్తవం లేదని స్థలం యాజమాని మజ్జిగపు కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చరవాణి ద్వారా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో కురిసిన వార్షాల వల్ల వచ్చే వెంకటరెడ్డి పలు మార్లు చెప్పిన గ్రామస్థులు పట్టించుకోలేదని ఆరోపించారు. పలు ప్రచార మద్యామాల్లో వచ్చిన వార్తను ఖండిస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నార్కట్‌పల్లి , మే 15 ప్రభాతవార్త



మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి తహశిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొననుగోల కేంద్రాల ఇంచార్జ్‌లు ,లారీ కాంట్రాక్టర్‌లతో ఆయన సమావేశమయ్యారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేసి ఆయా కేంద్రాలను మూసివేయడానికి చర్యలు తసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవం

### క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొదిస్తాయి మానసిక వికాసానికి దోహదపడుతాయి -ఎంపిపి



నార్కట్‌పల్లి, మే 15 ప్రభాతవార్త

మారుతున్న జీవన విధానంలో క్రీడలతోనే మానసిక ప్రశాంతత, శారీరిక దారుఢ్యం కలుగుతాయని నార్కట ్పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలను (సిఎం కప్) ఆయన ప్రారంభించి మాట్లాడారు.సోషల్ మీడియా కారణంగా శారీరిక మానసిక వికాసం దాదాను స్థగితమైనట్టుగా ఉన్నాయి, వాటిని జాగతం చేసి యువతను ముందుకు నడిపేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.ప్రతి పల్లెలోనూ యువత కొంత సమయం క్రీడలకు కేటాయించాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్య పరిరక్షణకు ప్రతీ రోజు కొంత సమయం శారీరిక వ్యాయామాలకు క్రీడలకు కేటాయించాలని సూచించారు.క్రీడలను ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకుని ఆటలను స్వయంగా ఆడి అందిలోనూ ఉత్సాహం కలిగించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి గౌడ్, మండల ప్రత్యేక అధికారి ఎం.వెంకయ్య, తహశిల్దార్ పులి సైదులు గౌడ్, స్థానిక ఎస్సై సైదాబాబు,మండల పరిషత్ విస్తరణ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి నరసింహ, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, బెండల్ పహాడ్ సర్పంచ్ శేఖర్ రెడ్డి,పిడి రామస్వామి, పిఈటీలు నాగమణి,శ్రీదేవి,జ్యోజి రాణి, నరేందర్ కుమార్, గణేష్, వెంకటేశ్, స్వామి, మహేశ్,పంచాయితీ కార్యదర్శులు సుభానుద్దీన్, సైదిరెడ్డి,అలేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్ రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పుల్లూరి ఫౌండేషన్ భోజన సదుపాయం

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఎస్‌వి గ్రూప్ బిల్డర్, ఎండి, లయన్స్ క్లబ్ జోనల్ ఇంచార్జి పుల్లూరి ఉపేందర్ తన తల్లిదండ్రులు అయిన పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరి నాగభూషనంల జ్ఞాపకార్థం మృతుల కుటుంబాలకు భోజన సదుపాయాన్ని సోమవారం కల్పించారు. రాజాపేటకు చెందిన దేవాదాయ శాఖ పరిధిలోని శివాలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్ తల్లి భారతమ్మ, లవణం సుమన్‌లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి, భోజన ఏర్పాట్లు చేశారు. రాజాపేట గ్రామంలో మరణించిన కుటుంబాలకు భోజన వసతి కల్పిస్తూ తన వంతు బాధ్యతగా కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఉపేందర్ అందిస్తున్నాడు.

## సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యులు అందరికీ ఆదర్శం

నార్కట్‌పల్లి , మే 15 ప్రభాతవార్త



సమాజానికి వివిధ రూపాలలో అవసరమైన అన్ని సేవా కార్యక్రమాలలో ముందుండే ఆర్యవైశ్యులు ఆందరికీ ఆదర్శం అని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఛైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన రేపాల శావ శంకర్ చైతన్య, రేపాల యాదగిరి స్రవంతి దంపతులు వారి తల్లిదండ్రులు రేపాల భాస్కర్ దంపతుల జ్ఞాపకార్థం ఆలయం ముఖద్వారంపై రూ.లక్ష వ్యయంతో ఏర్పాటు చేపిన మర్యాద పురుషోత్తముడు హనుమంతుని ఆరాధ్యుడు శ్రీ లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్ర స్వామి విగ్రహాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆలయాల అభివృద్ధికి అదే విధంగా సమాజానికి అవసరమైన వివిధ సేవా కార్యక్రమాలలో కూడా యువత ముందుండి అందరికీ సహాయ పడాలని ఆయన కోరారు.హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మల, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మ చారి, మణికంఠలు ఆయనకు వేదాశీర్వచనాలు అందజేశారు.కార్యక్రమంలో పసునూరి శ్రీనివాస్, పసునూరి దయాకర్,దోసపాటి విష్ణు మూర్తి, బండారు శ్రీనివాస్, బండారు రాంబాబు, శ్రీనివాసాచారి, అద్దంకి కృష్ణమాచారి, సంపత్, శ్రీనివాస్, సంతోష్ తదితర భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన కీర్తి అవార్డు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బీబీనగర్, మే 15 ప్రభాతవార్త




మన స్నేహం గ్రూప్ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలో జరగబోయే సేవా కార్యక్రమంలో భాగంగా నిరుపేద దివ్యాంగులకు వీల్ చైర్స్, ఉపకారణాలు, కుట్టు మిషన్లు, నెలకు సరిపడ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కొనకబోయిన నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ముఖ్య అతిధులతో కోలాహాలంగా జరిగే ఈ కార ్యక్రమానికి సమాజంలో మంచి మనస్సుతో తమ వంతు బాధ్యత అనుకుని సేవలందిస్తున్న సమాజ సేవకులకు మన కీర్తి అవార్డు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇది ముమ్మాటికి రైతు ప్రభుత్వమే ..

### -సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఎఫ్‌ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కొనుగోలు కేందంలో ఉన్న ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించి తాలు, మట్టిలేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ ధరను పొందాలని సూచించారు. ఇప్పటి వరకు 400 మంది రైతులు నుండి 80వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఇది ముమ్మాటికి రైతు ప్రభుత్వమే అని, దళారులను నమ్మి రైతులెవ్వరూ మోసపోవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సైదులు, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ మామిడి కిషన్, రైతులు కన్నెబోయిన సత్తయ్య, ఎలుగు నర్సింహా, నోముల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఎంఎస్ పట్ట పొందిన రాజాపేట యువవకుడు సాయి శ్రీవాత్సవ

### -అభినందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటకు చెందిన యువకుడు మంచాల సాయి శ్రీవాత్సవ అమెరికాలోని విచిత స్టేట్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ పట్టా పొందారు. ఆదివారం యూఎస్‌ఏ కేనస్ రాష్ట్రంలోని స్టేట్ విచిత స్టేట్ యూనివర్సిటీలో జరిగిన కాన్వోకేషన్ (గ్రాడ్యుయేషన్ డే) సందర్భంగా మంచాల సాయి శ్రీవాత్సవ ఎంఎస్ పట్టా అందుకున్నారు. మారుమూల గ్రామానికి చెందిన సాయి శ్రీవాత్సవ భారత్ జాగృతి రాష్ట్ర



ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, డాక్టర్ శ్రీనివాసుల కుమారుడు. ఆయన హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీజెక్ పూర్తి చేశారు.

### -శ్రీవాత్సవను అభినందించిన కవిత

అమెరికాలోని విచిత యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఎంఎస్ పట్టా అందుకున్న మంచాల సాయి శ్రీవాత్సవను భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం అభినందించారు. ఓ కుగ్రామం నుంచి అగ్రరాజ్యం అమెరికాకు ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్ళి విజయవంతంగా ఎంఎస్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సాయి శ్రీవాత్సవ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటూ కవిత సాయి శ్రీవాత్సవకు శుభాకాంక్షలు తెలిపారు. సాయి ప్యారెంట్ వరలక్ష్మి, శ్రీనివాస్‌లను అభినందించారు. అలాగే ఆయా పార్టీలకు చెందిన పలువురు రాష్ట్ర నాయకులు ఈ సందర్భందగా మంచాల సాయి శ్రీవాత్సకు గ్రీటింగ్స్ చెప్పారు. సాయి శ్రీవాత్సవ అమెరికాలో ఎంఎస్ పట్ట అందుకున్న విషయం తెలుసుకున్న రాజాపేటకు చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ ఫోన్లు చేశారు.

## హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త



ప్రజలకు అందించే ఆహారం శుభ్రమైనది, ఆరోగ్య కరమైనందిగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డా॥సుమాన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లోని పలు హోటల్స్‌లో వారు ఆకస్మిక తనికీలు నిర్వహించారు. జాతీయ రహదారిపై గల ఓ హోటల్స్‌లో అపరిశుభ్రంగా ఉన్నాయని గమనించి శాంపిల్స్‌ను సేకరించారు. కల్తీలు ఉన్నట్లుగా తెలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పచ్చిరొట్ట కొరకు జీలుగా విత్తనాలు విక్రయాన్ని సద్వినియోగం చేసుకోండి

మోత్కూరు, ప్రభాతవార్త ::

మోత్కూరు మండల రైతులు పచ్చిరొట్ట పంటకు సంబంధించి 60 క్వింటాళ్ళ జీలుగా విత్తనాలు స్థానిక నాగార్జున రైతు సేవ సంఘం వద్ద లభించనున్నారని మోత్కూరు వ్యవసాయ అదికారి స్వప్న తెలియజేశారు. 30 కేజీల విత్తన బ్యాగ్ ధర రూ.843లకే లభిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

### -గుండు వెంకటనర్సు



మోత్కూరు, ప్రభాతవార్త : పొద్దంతా పనిచేసిన పూటగడవని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బందులతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలను ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల చేనేత భీమా వర్తింప జేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు టౌన్, పద్మశాలి కాలనీలో వంగరి ధనమ్మ అధ్యక్షతన జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ఎన్నడూ లేని విధంగా కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం నూలు, రంగులు, చేనేత వస్త్రాలుపై జీఎస్టీ పేరుతో పన్నులు వేయడమే కాక, చేనేతకు బడ్జెట్‌లో పూర్తిగా నిధులు తగ్గించి, చేనేత రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలు ద్వారా చేనేత కార్మికులకు పని కల్పించి నేసిన బట్టలను టెస్కో ద్వారా ప్రభుత్వమే బట్టలు కొనుగోలు చేసేదని, కానీ సహకా సంఘాల పాలక వర్గాలు పదవికాలం ముగిసి, దాదాపు ఆరు సంవత్సరాలు కావస్తున్నా, ఎన్నికలు నిర్వహించకపోవడంతో సంఘాలలో ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయిందని, పెరిగిన నూలు, రంగుల ధరలతో, బట్టల అమ్మకాలు లేక, కార్మికులకు పనులు కల్పించలేని పరిస్థితిలో కార్మికులు పనిలేక రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా భావించిన పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ నిర్వహకులు సూరత్ మరమగ్గాలపై తయారు చేసిన బట్టలపై, ప్రింటింగ్ చేసి, పోచంపల్లి, చీరెల పేరుతో, చేనేత కార్మికుల పొట్ట కొట్టి, ప్రజలను మోసం చేసే పనిలో పడ్డారని, అది గమనించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.వెంకటేశం, నల్లగొండలో స్వర్ణకంచి షాపింగ్‌మాల్‌పై రైడ్ చేసి, సీల్ చేసిన సంఘటన జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల చేనేత కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వెంటనే చేనేతపై కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని కోరారు. రాష్ట్రం లో టెస్కోను పునరుద్ధరించి, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, సంఘల ద్వారా కార్మికులకు పని కల్పించాలని, రైతుల మాదిరిగా చేనేత కార్మికులకు కూడా చేనేత బంధు ఇవ్వాలని కోరారు. ఆతన్మత్యలు చేసుకునే చేనేత కుటుంబాలకు, ఎక్స్‌గ్రేషియాతో పాటు రూ.5లక్షల భీమా వర్తింపజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల అద్యక్షుల వంగరి రాములు, చేనేత నాయకులు పసునూరి నారాయణ, రెగోటి యాదగిరి, రెగోటి శ్రీను, కస్తూరి సంజీవ, పసునూరి రమేష్, రెగోటి ఉషారాణి, రమాదేవీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళ మృతి



తుర్కపల్లి, ప్రభాతవార్త : గుర్తు తెలియని మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో బీసీ కమ్యూనిట్ హాల్ వెనుకబాగాన గుర్తు తెలియని మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడట్టు పక్క ఇంటి వాసులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని వీఆర్ఏ కనుక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## శ్రీసర్వ శక్తి స్వరూపిణి ఆలయంలో ఘనంగా శత రుద్రాభిషేకం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో గల శ్రీసర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 27వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం ఉందయం మేలుకొలువు, సుప్రభాతం సేవ, హారతి, గణపతి పూజ, మంటపారాధన, పుణ్యాహవనచం, ధ్వజారోహనం, స్థాపిత దేవత విశేష పూజలు, శత రుద్రాభిషేకం మహాలింగార్చన, ఆద్యాత్మిక ప్రవచనాలు, గ్రామ దేవతల పూజా కార్యక్రమాలు, సాయంత్రం హారతి, నిరాజనసేవ, తీర్థప్రసదాలు, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హరే రామ రామ హరే కృష్ణ నామ సంకీర్తన శ్రీపాండురంగ ఆశ్రమం వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాండురంగ ఆశ్రమం నిర్వాహకుల అప్పాల సత్యనారాయణశర్మ, అప్పల విట్టల్ శర్మ, అప్పాల రసరాజు శర్మ, శ్రీసర్వశక్తి స్వరూపిణి మాత ఆలయం నిర్వహకులు తొలిచుక్క మాధవి శ్యాంకుమార్, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుంభం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే అనుచరుడు పక్కిర్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు మెంబర్‌లు గుమ్ముల గణేష్, కళ్ళెం ఇందిరా రాజిరెడ్డి, పసల ఆరోగ్యమ్మ సంతోష్, పార్టీలకు చెందిన 200ల మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేఆరు.ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ సర్పంచ్ విఠల్, వెంకటేష్, మాజీ ఎంపీపీ ఎర్ర కళ్ళమ్మ, శ్రీరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్, సల్ల పాండు, చిగురిపల్ల శ్రీనివాస్, మచ్చ మల్లేష్, పండుగ, వినయ్, బోనగిరి నితిన్, వేణు, గౌడ సంఘం అధ్యక్షులు మచ్చ బాలకృష్ణ, రజక సంఘం అధ్యక్షులు సల్ల వెంకటేష్, కట్కూరి ప్రదీప్, మొగుళ్ళ అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్, గుండె వంశీ, బొగ్గ వెంకటేష్, కళ్ళెం విజయ, పల్లేపటి చంద్రమ్మ, జయమ్మ, జంగమ్మ, లక్ష్మీ, విజయ, పద్మ, లలిత, రేణుక, అండాలు, లావణ్య, నాగారం యాదమ్మ, లక్ష్మీ, కొల్లూరి ఎల్లమ్మ, ఎడ్ల జంగమ్మ, కొంగల శ్యామల, పిడుగు నర్సింహా, ఆంజనేయులు,మల్లయ్య, కళ్ళెం ప్రదీప్, కొండల్‌రెడ్డి, మాదవ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సల్ల శ్రీనివాస్, పబ్బుల వెంకటేష్, నర్సింహా, జెట్ట గణేష్, జల్లి రాములు, మధిర జంగయ్య, రేణిగుంట గణేష్, సింగిరెడ్డి, సుధి, సందీప్, కరుణాకర్‌రెడ్డి, పకీర్ సంజీవరెడ్డి, మల్లారెడ్డి, అఖిల్, కవడి ఏళ్లేష్, రాజు, మచ్చ వెంకటేష్, భరత్‌గౌడ్, గుడే కుమార్, పైళ్ళ భాస్కర్‌రెడ్డి, వంగా రాజు, చింతల సురేందర్, చేవెళ్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కొత్తపల్లి జంగయ్య, మహేష్, గుమ్ములా బాలరాజు, పాటి భాస్కర్‌రెడ్డి, తుపల్లి బాలింగం, మాధవ్, గుమ్మడి రాజు, సామల భాను, శివ, లింగాల సంతప్, బద్దం రాజు, పల్లేపాటి నర్సింహా, జహంగీర్, వెంకటేష్, సురేందర్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన పంచాయతీ కార్యదర్శులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను విరమించి సోమవారం ఎంపీడీవో మానే ఉమాదేవీ ఆధ్వర్యంలో విధుల్లోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ... పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ మేరకు పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరిస్తారని తెలిపినట్లు ఆయన హామీ మేరకు సమ్మెను విరమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సోమవారం ఏకాదశి విశేషమైన రోజు సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా ప్రధాన వీధులకుండా హారే రామ నామ జపంతో నగర సంకీర్తన కొనసాగింది. మర్కుకు శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో శ్రీరామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభించిన శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ, అభయాంజనేయ స్వామి వారి ఆలంయలను దర్శించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, నాళ్ళ శేఖర్, పెద్ది సంతోష్‌కుమార్,ర బెజగం శేఖర్, బెజగం శ్రీనివాసులు, ఎక్కల దేవి సోమరాజు దంపతులు తదితరులున్నారు. అంతకుముందు ఆలయంలోని ప్రతిష్టామూర్తులకు ప్రత్యేకలతో అలంకరణ చేశారు. దాతలు ఎక్కడ దేవి రమేష్ పూల మాలలు అందజేశారు.

## ప్రెసిడెంట్ స్కూల్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ సత్పతి

భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి పరీక్షల ఫలితాలలో జిల్లాలోని అత్యధికంగా 10 జీపీఏ సాధించి మొదటి స్థానంలో ఉన్న ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. విద్యార్థులు ఇక ముందు కూడా మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ .. రూరల్ ఏరియాలలో నాణ్యమైన విద్యను సాధిస్తామని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పది ఈజపీఏ సాధించడంలో మొదటి స్థానంలో నిలిచిన ఏకైక విద్యసంస్థల ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, 10 జీపీఏ సాధించిన మా విద్యార్థులు ముగ్గురని, వారు జీ.ఉమా మహేశ్వరి, ఎస్.అభిరామ్, బీ.ఆశిష్‌లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ డైరెక్టర్ కే.మహిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజాపేటలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటోలని శ్రీరామకృష్ణ సాయిమందిరంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆదివారం రాత్రి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. హనుమాన్ జయంతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడలు: ఎంపిపి

చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త





గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామం లోని ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారు పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీర ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు ప్రతిభ ఉన్నా సరైన ప్రోత్సాహం లేక కొందరు, ఆసక్తి ఉన్నా అవకాశాలు లేక మరికొందరు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండిపోవాల్సి వస్తుందని, అలాంటి వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 17 వరకు జరగనున్న క్రీడల్లో మండలంలోని యువత పాల్గొని రాణించాలన్నారు. గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని, వీటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, ఎంపీవో పద్మ, మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, ఎస్ఐ ధర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్, బ్రహ్మయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నాయకులు ఆరూరి స్వామి, పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త



అతివేగంగా ప్రయాణిస్నుత్న కారు ప్రమాదవశాత్తు జాతీయ రహదారిపై డిడైవర్‌ను ఢీకొనడంతో పల్టీ కొట్టగా ఓ గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ వైపు నుండి హైద్రాబాద్ వైపుకు అతివేగంగా వెళ్తున్న కారు మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారిపై హోటల్ - 7 వద్దకు రాగానే కారును అదుపు చేసేందుకు కారు డ్రైవర్ చందూరి నాగరాజు బ్రేక్ చేయడంతో అక్కడే ఇసుక రోడ్డుపై పేరుకుపోవడంతో బ్రేక్ రాకపోవడంతో అదుపు తప్పి డివైడర్‌ను అతివేగంగా ఢీకొట్టింది. అదుపు తప్పిన కారు గాల్లోకి లేచి ఎదురుగా హైద్రాబాద్ నుండి నల్లగొండ వైపు వెళ్తున్న నల్లగొండ ఆర్‌టిసి డిపోకు చెందిన బస్సును ఢీకొట్టి డివైడర్ మధ్యలో వచ్చి పడింది. కాగా ఈ కారులో డ్రైవర్ చందూరి నాగరాజుతో పాటు ముగ్గురు ప్రయాణిస్తున్నారు. కారును లిఫ్ట్ అడిగి ఎక్కి కారు వెనుక సీట్లో కూర్చున్న గుర్తు తెలియని యువకుడు(26) కారు గాల్లోకి లేవడంతో కారులోంచి రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కారులోని మిగతా వారు సీటు బెల్టు పెట్టుకోవడంతో వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సీటు బెల్టు పెట్టుకోకపోవడంతోనే కారులోంచి బయటకు వచ్చి రోడ్డుపై పడి తీవ్ర గాయాలై మృతి చెందార. కారు ఆర్టీసి బస్సు డ్రైవర్ ఉన్న వైపు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ చిన్నల అంజయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసి బస్సులో 28 మంది ప్రయాణీకులు ఉన్నారు. బస్ డ్రైవర్ చిన్నల అంజయ్య ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతి చెందిన యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కాగా మృతుడి వివరాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల అచ్చమ్మ, వెలిమినేటి లక్ష్మమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఒక్కో మృతురాలి కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన రూ. 20 వేల నగదును ట్రస్టు సభ్యులు సోమవారం భాదిత కుటుంబాలకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, రూపని ఎల్లయ్య, దోటి భిక్షం, పాకాల లింగస్వామి, రాచమల్ల వెంకన్న, మర్రి రమేష్, అశోక్, సాగర్ల యాదయ్య, శివ, లింగస్వామి, తరుణ్, మనోజ్, సుమన్, బోయ సాయి, మధు, సోయల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువతి వివాహానికి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల నర్సింహ నాగమ్మల కుమార్తె సాగర్ల పూజిత వివాహానికి ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్నారు. గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి పంపించిన రూ. 25 వేల నగదును యువతి పూజితకు ట్రస్టు సభ్యులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, దోటి భిక్షం, మర్రి రమేష్, అశోక్, రాచమల్ల వెంకన్న, లింగస్వామి, తరుణ్, సుమన్, మధు, సోయల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త



కంటి సమస్యలతో భాదపడుతున్న వారి ఇబ్బందులు తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి సభ్యురాలు ఉప్పరబోయిన అంజమ్మస్వామి ముదిరాజ్‌లతో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండి నిండి కంటి సమస్యలు ఉన్న వారు తప్పనిసరిగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారు మందులు, కంటి అద్దాలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, కంటి వెలుగు వైద్యాధికారి లక్ష్మీ, ఎఎన్ఎం సరస్వతి, మేడి ప్రశాంతి, వైద్య సిబ్బంది స్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార ్యదర్శి కల్యూ_రి మల్లారెడ్డి, నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 14వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న డ్రైనేజి కాలువ సమస్యలపై ప్రజల నుంచి తెలుసుకున్నారు. అనతంరం ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న డ్రైనేజి కాలువ సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో కాలువ నిర్మాణం కోసం నిదులు మంజూరు చేయిస్తామన్నారు. కాలనీలో అన్ని రోడ్లను సిసి రోడ్లుగా మార్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ యూత్ అద్యక్షులు తోర్పునూరి నర్సింహాగౌడ్, బిఆర్ఎస్ నాయకులు తాడూరి పరమేష్, ఊడుగు రమేష్‌గౌడ్, వర్కాల రవి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, పస్తం గంగరాములు, తోర్పునూరి మల్లేశం, కాలనీ వాసులు నరిసంహా, రవి, కిరణ్, మహిళలు తదితరులున్నారు.



# పేదల రేషన్ కార్డులు అందించాలి

చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త

కెతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం లేదని, అర్హులైన ప్రతి పేద వాడికి రేషన్ కార్డులు అందించి ఆదుకోవాలని సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గత 9 ఏళ్ల క్రితం జారీ చేసిన రేషన్ కార్డులే తప్పా ఇప్పటి వరకు పేదలకు, పెండ్లీలు అయిన, వారికి, చిన్న పిల్లల పేర్ల నమోదు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులకు నూతన రేషన్ కార్డులు, పెండ్లీలు అయిన వారి పేర్ల నమోదు తదితరాలను నమోదు చేయించి అందించాలని ఆయన కోరారు.

# పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు: ఎంపీటీసీ

ఆలేరు, మే 15, ప్రభాతవార్త:



పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని టంగుటూరు ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామంలో బొట్ల ఉమా, ఎలగందుల విజయ, లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఉపసర్పంచ్ నీల రామన్న, వార్డు సబ్యులు చింతకింది నర్సింహులు, కారోబార్ దొంతరీ రాంనర్సింహారెడ్డి, ఎలగందుల వెంకటేశ్వర్లు, కల్లెపు శ్రవణ్, కల్లెపు పెద్ద రమేష్, సామల సత్యఋషి, ఎలగందుల శివ, అందే రాములు, కందాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలి: అడిషనల్ కలెక్టర్



హనుమాన్ రైస్ ఇండస్ట్రీని సందర్శించిన దృశ్యం

**చిట్యాల రూరల్, మే 15 ప్రభాతవార్త :** మిల్లర్లు వరి ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని నల్లగొండ అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు మిల్లర్లను ఆదేశించారు. సోమవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి, వనిపాకల, పట్టణ కేంద్రంలోని పలు రైస్ మిల్లులను ఆయన జిల్లా పౌరసరఫరాల అధికారి నాగేశ్వరరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్లు వంద శాతం ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నప్పటికీ మరో 50 శాతం ధాన్యాన్ని కూడా అదనంగా దిగుమతి చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 100 శాతం ధాన్యాన్ని దిగుమతి చేసుకోని మిల్లర్లు వెంటనే 100 శాతం ధాన్యాన్ని దించుకోవాలని లేని పక్షంలో అట్టి మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రతి రోజు 200 నుండి 800 వరకు లారీలతో వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ల నుండి మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఇప్పటి వరకు 66,858 మంది రైతుల నుండి 470726 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం తక్కువగా ఉన్నటువంటి మిల్లులకు వరి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రెవిన్యూ సిబ్బంది అబ్దుల్ రఫీ, సివిల్ సప్లయ్ ఆర్ఐ లింగస్వామి తదితరులు ఉన్నారు.


# తెలంగాణలో బిఆర్ఎస్ హాట్రిక్ విజయం ఖాయం : ఎమ్మెల్యే పైళ్ల



కండువాలతో స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే దృశ్యం

**బీబీనగర్, మే 15 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ హాట్రిక్ విజయం సాధించడం ఖాయమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు చిన్నగల్ల శంకర్, చిన్నగల్ల లక్ష్మీనారాయణ, మోత్కుపల్లి దుర్గ ప్రసాద్, చిన్నగల్ల నరేందర్, రొంపి మహేష్, చిన్నగల్ల పవన్, చిన్నగల్ల బాబు, మోత్కుపల్లి మధు, వెంకటాపురం కల్యాణ్ తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడి , గ్రామశాఖ అద్యక్షులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిన్నగల్ల అశోక్, సీనియర్ నాయకులు కడెం కుమార్ తదితరులున్నారు.

# ప్రభుత్వ స్థలాలు మతపరమైన వారికి కాకుండా పేదలకు పంచాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిశోర్‌రెడ్డి దృశ్యం

## - బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి

**నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త :** నిరుపేదల కనీస అవసరమైన గూడు కల్పించడానికి ప్రభుత్వ స్థలాలు మతపరమైన వారికి కాకుండా నిరుపేదలకు పంచాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి సూచించారు. ఆయన సోమవారం సాయంత్రం నేరేడుచర్లలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని పాత నేరేడుచర్ల, కమలానగర్ రహదారిలోని ప్రభుత్వ స్థలాల్లో ఇప్పటికే డంపింగ్‌యార్డుతో ప్రజలు సతమతమవుతున్నారని దీనికితోడు ప్రస్తుతం ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం కేటాయించని భూమిలో ఈద్గా నిర్మాణానికి పనులు చేపడుతున్నారని ఈ ప్రాంతానికి పరిసర ప్రాంతాలైన శాంతినగర్, వైకుంఠాపురం, జానల్‌దిన్న, ఫత్తేపురం, పాత నేరేడుచర్ల, కమలానగర్‌లో ఈ మతానికి సంబంధించిన ప్రజలు లేరని, స్థానిక మిర్యాలగూడ రోడ్డులో ఇప్పటికే ఒక ఈద్గా ఉందని, వారికి సరిపోకపోతే నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఇప్పటికే అధికారులు గుర్తించారని ఈ ప్రభుత్వ భూములలో ఈద్గా కేటాయిస్తే వారికి అందుబాటులో ఉంటుందన్నారు. ఈద్గాకు స్థలం ఇవ్వడానికి తాము వ్యతిరేకం కాదని, సామాజికపరంగా లేని ప్రాంతంలో స్థలం కేటాయించారని పేర్కొన్నారు. ఇప్పటికే 633 సర్వే.నెం.లో డంపింగ్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని, ఇంటిస్థలాలు కేటాయించడం, నిరుపేదలకు కనీస వసతిని ప్రభుత్వం డబల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తానని ఇవ్వలేకపోతుందని, నూతనంగా ఇంటిస్థలం ఉన్నవారికి రూ.3లక్షలు ఇస్తానని ప్రకటించిందని, ఇంటి స్థలం లేని నిరుపేదల పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు. నిరుపేదలు ఇండ్లు కట్టుకోవాలంటే ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదల ఇంటి పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం 9 సంవత్సరాలలో 1లక్ష 20వేల డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి కేవలం 20వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. నేరేడుచర్లలో సుమారు 1000 మంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని, వారికి ప్రభుత్వ భూములలో ఇంటిస్థలాలు కేటాయించాలన్నారు. ఇంటి స్థలాల కోసం నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో సుమారు గత 80 రోజులకు పైగా దీక్షలు చేస్తున్నారని వారి ఉద్యమాన్ని గుర్తించి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పార్ధనబోయిన విజయ్‌కుమార్, పాలకీడు మండల అధ్యక్షుడు గున్‌రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామ్మూర్తి, పల్లెపంగు వీరబాబు, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్, బైరెడ్డి బక్కిరెడ్డి, దిద్దకుంట్ల విజయరెడ్డి, గొడ్డేటి పవన్, తాళ్ల నరేందర్‌రెడ్డి, చింతలచెరువు సతీష్, దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, ఎడవెల్లి సైదిరెడ్డి, చంచల కిరణ్, కడియం సతీష్, కొదమగుండ్ల మట్టయ్య, నిరుపేదల సంఘం నాయకులు వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, లక్ష్మయ్య, మాలాంబి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామివారికి ఫలపుష్పార్చన కార్యక్రమం వేడుక



స్వామివారికి ఫలపుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్న అర్చకులు

**హుజూర్‌నగర్‌రూరల్ మే 15 ప్రభాతవార్త :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయం లో సోమవారం ఉదయం 9గంటలకు వైశాఖ మాసం బహుళ ఏకాదశి పూర్వభద్ర నక్షత్రయుక్తమున శ్రీస్వామివారికి సప్తమ సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమం జరిగింది. ఈ అర్చన కార్యక్రమం గ్రామ మాజీ ధర్మకర్త మాడుగుల కనకయ్య పద్మ దంపతులచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్, వై.గోపాలకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి ఫల పుష్పాదుల ను భక్తులకు అందజేసి తీర్ధప్రసాద వినియోగం గావించారు.

# క్రీడలను ప్రోత్సహించేందుకే సిఎం కప్



ప్రారంభిస్తున్న చైర్మన్ జయబాబు,ఎంపిపి జ్యోతి,వైస్‌చైర్‌పర్సన్ శ్రీలత

**నేరేడుచర్లటౌన్ మే 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకే సిఎం కప్ క్రీడాపోటీలు నిర్వహిస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్యలు అన్నారు. సోమవారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురంలో నిర్వహిస్తున్న సిఎం క్రీడాపోటీలను మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్‌ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణలతో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రాంతాలలోని క్రీడాకారులలోని నైపుణ్యాన్ని పెంపొందించి ప్రోత్సహించడం కోసం సిఎం కప్-20 23 క్రీడాపోటీలు నిర్వహిస్తుందన్నారు. మండలకేంద్రాలలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 22నుండి 24వరకు నిర్వహించే క్రీడలలో అనంతరం ఈనెల 28నుండి 31వరకు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడాపోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడాపోటీలలో 15నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న యువతీ యువకులు పాల్గొనవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, చిల్లేపల్లి, పెంచికల్‌దిన్న సహకారసంఘం చైర్మన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శాఖమూరి శ్రీకాంత్, ఎండివో శంకరయ్య, ఎస్ఐ నవీన్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంపివో విజయలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, జానీ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

*మర్రిగూడ, మే 15 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ కప్ నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ఎంపిటిసి సిలివేరు విష్ణు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జె. తారకరామన్, ప్రధానోపాధ్యాయులు భిక్షం, పందుల యాదయ్య, వెంకటేశం, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*నాంపల్లి, మే 15 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని, ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ వైద్య శిబిరాన్ని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా కంటి సమస్య ఉన్న వారు శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరం ఉన్న మందులతో పాటు కళ్లద్దాలను కూడా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుగూరి విష్ణువర్ధన్ సాగర్, యాదమ్మ సైదులు, సపావత్ సర్ధార్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఆయుర్వేద డాక్టర్ ఇందిర, ఎఎన్ఎం లక్ష్మి, వార్డు సభ్యులు, కొమ్మనబోయిన యాదయ్య, కాటం సురేష్, జింకల అలివేలు, జెట్టి చంద్రకళ కృష్ణయ్య, కాటం శంకర్, వల్లయ్య, బలుగూరి లక్ష్మయ్య, జింకల వెంకటయ్య, జాల వెంకటయ్య, బీసు శ్రీశైలం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎంపిపి

*నాంపల్లి, మే 15 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ కప్ నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుకుమార్, మండల వైద్యాధికారి ఇక్బాల్, బిఆర్ఎస్ నాయకలు సపావత్ సర్ధార్, జల్లెల సైదులు, పిఇటి కర్నె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలభివృద్ధికి ప్రజాప్రతినిధుల పరస్పర సమన్వయం కోసం అధికారులు చొరవ తీసుకోవాలి: ఎంపిపి

*మర్రిగూడ, మే 15 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన నిధుల కేటాయింపులో ప్రజాప్రతినిధుల పరస్పర సమన్వయం కోసం అధికారులు చొరవ తీసుకోవాలని ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన సభనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్ల విషయంపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు తీర్మానాలు ఇవ్వడం లేదని ఎంపిటిసిలు సభలో వాగ్వివాదానికి దిగారు. ఎన్ఆర్ఈజిఎస్ పనులకు కూడా తీర్మానాలు ఇవ్వకపోవడంతో అభివృద్ధి నిధులు కుంటు పడుతున్నాయని దామెరభీమనపల్లి ఎంపిటిసి సిలివేరు విష్ణు సర్పంచ్ శ్రీనివాసరెడ్డితో వాగ్వివాదానికి దిగారు. అదే విధంగా యరుగండ్లపల్లి, మేటిచందాపురం, నామాపురం, దామెర భీమనపల్లి గ్రామాల సర్పంచ్‌లు తీర్మానాలు ఇవ్వాల్సిందిగా ఎంపీవో ఝాన్సీ చొరవ తీసుకోవాలని ఎంపిపి ఆదేశాలు జారీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో వయో పరిమితి దాటిన ఆయాల స్థానంలో ప్రభుత్వ నిబంధనల



మేరకు ఖాళీలను భర్తీ చేయాలని సభలో కోరారు. అనంతరం జడ్పీటీసి పాశం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓవర్‌లోడ్‌తో లారీలు రోడ్లపై ప్రయాణించడంతో రోడ్లు మరమ్మత్తులకు గురవుతున్నాయని వెంటనే చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. తమ్మడపల్లి సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ భూమిని ట్రాన్స్‌కో అధికారులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు జాప్యం చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పశు వైద్యాధికారి రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు చికిత్సలు అందించాలని కోరారు. ఎంఈవో గురువారావు అందుబాటులో ఉండడం లేనందున చర్యలు చేపట్టాలని సభలో కోరారు. శివన్నగూడెం నుండి మేటిచందాపురం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఎంపిటిసి సబిత సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఇంచార్జి తహసీల్దార్ జె. తారకరామన్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్,



బాలం నర్సింహా, పందుల యాదయ్య, కట్కూరి వెంకటేష్, పాక నగేష్, స్పందన, స్వామి, వెంకటేశం, ఎంపీవో ఝాన్సీ, తుమ్మల వరప్రసాద్, జశ్వంత్, లావణ్య, హరి, రాములు, తరుణ్, రాజేష్, అభిషేక్, వెంకటేశ్వర్లు, అనిత, ఊరిపక్క సరిత, చిట్యాల సబిత, మమత, వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

*నల్లగొండ టౌన్, మే 15 ప్రభాతవార్త*

యాదవ, కురుమలను, యాదవుల కులవృత్తిని కించపరుస్తూ యాదవ సామాజిక వర్గానికి చెందిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని యాదవ, కుర్మల జెఎసి డిమాండ్ చేసింది. సోమవారం నల్గొండలో నరి యాదవ, కుర్మ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర జెఎసి కోకన్వీనర్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి అగ్రకుల దురహంకారంతో యాదవులను, యాదవుల వృత్తిని అవమాన పర్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి యాదవ జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆయన వ్యాఖ్యలను



నిరసిస్తూ యాదవ, కుర్మల జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ నెల 20వ తేదీన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ, ధర్నాను చేపడుతున్నామన్నారు. యాదవుల ఆత్మగౌరవం కోసం నిర్వహిస్తున్న ధర్నాలో జిల్లాలోని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా యాదవ సంఘాల ఆధ్వర్యంలో అతడిని అడ్డగించి ఆయనపై పెండ కొట్టడం ఖాయమన్నారు. 24వ తేదీ అర్ధరాత్రి వరకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పకపోతే 25వ తేదీన వేలాది మంది యాదవ, కుర్మలతో గాంధీభవన్ ముట్టడి పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాదవ జెఎసి నాయకులు ఈరటి బాలరాజు యాదవ్, మన్నెం రంజిత్, గంగుల చందు వంశీ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, గోగుల శ్రీనివాస్‌యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, వజ్జ శ్రీనివాస్ యాదవ్, చల్లా కోటేష్‌యాదవ్, సుంకరబోయిన శివకుమార్ యాదవ్, కునుకుంట్ల రాజు, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

*నిడమనూరు, మే 15 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎంపిపి బొల్లం జయమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకే ఈ కప్ నిర్వహిస్తుం దన్నారు. క్రీడాకారులు ప్రతిభను చాటుకుని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, ప్రత్యేక అధికారి ప్రతాప్‌నాయక్, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, తహసీల్దార్ ప్రమీల, ఎస్ఐ శోభన్‌బాబు, ఎంపీవో బాలునాయక్, షహీద్, యుగంధర్‌రెడ్డి, సత్యనారాయణ, మనోహరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

*మర్రిగూడ, మే 15 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మర్రిగూడ ఇంచార్జి తహసీల్దార్ జె. తారకరామన్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అదే విధంగా తేమ శాతం ఉన్నటువంటి వరి ధాన్యాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదాముకు తరలించాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. కేంద్రంలో 7 వేల క్వింటాళ్ల ధాన్యం ఉన్నట్లు ఆమె గుర్తించారు. 130 రాశులలో ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న గోదాములకు తరలించి రైతులు పడిగాపులు కాయకుండా చూడాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ఆమె వెంట చైర్మన్ పందుల యాదయ్య, కార్యదర్శి శ్రీనివాస్, సందీప్, సంబంధిత రైతులు కూడా ఉన్నారు.



## పాలిటెక్నిక్ ఎంట్రెన్స్‌కు 17న పరీక్ష

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

పాలిటెక్నిక్ కోర్సులలో చేరడానికి ఈ నెల 17న ఎంట్రెన్స్ పరీక్షలు ప్రభుత్వం నిర్వహిస్తుందనని ప్రిన్సిపాల్ కె.రవిందర్ తెలిపారు. పాలిటెక్నిక్‌లో మూడు సంవత్సరాలు ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ డిప్లమా ప్రవేశం కోసం జరిగే పాలిసెట్ 17న ఉంటుందని ఉదయం 11 గంటల నుండి 1.30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తిరుమలగిరిలో రెండు పరీక్ష కేంద్రాల నుండి ఒకటి పాలిటెక్నిక్ కళాశాల తిరుమలగిరి 300 మంది విద్యార్థులు, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం 48 మంది విద్యార్థులు మొత్తం 348 మంది విద్యార్థులు హాజరవుతున్నారని విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి గంట ముందుగా అంటే 10 గంటలకే అనుమతిస్తారని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష హాల్లోకి చేరుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్లో రెండు వైపులా వివరాలు పూర్తి చేసి సంతకం చేయాల్సి ఉంటుందని విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ హెచ్‌బి పెన్సిల్, ఎరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకరావాలని సూచించారు. పరీక్ష ప్రారంభ 11 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను అనుమతించబడదని ఆయన తెలిపారు.

## నేడు జరిగే సభను విజయవంతం చేయండి

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించే మారోజు వీరన్న 24వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కులవర్గ జమిలి పోరాటాల ద్వారానే విప్లవం విజయవంతమవుతుందని ఆనాడే చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కామ్రేడ్ వీరన్న పూలే అంబేద్కర్ లాంటి వ్యక్తి అని ఇలాంటి వర్ధంతి సభలు నిర్వహించడం ఈ సభకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ లాంటి మహోన్నత వ్యక్తులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలిఇచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తన్నీరు రాంప్రభు, కడెం లింగయ్య, పోరేల్ల విప్లవ్, ఏపూరి యాకన్న, పరమేష్, రాము, సిరి, దిలీప్, శ్రీను, నాగార్జున, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## 46వ రోజు కొనసాగిన రిలే దీక్ష

**ఆలేరు, మే 15, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలో గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 46వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కటకం రాజులకు ఆకుల సత్య నారాయణ పాసికంటి సోమయ్యలు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింహారావు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీ బావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బాధ్యతగా చేయాల్సిన అండర్‌పాస్ ఇరువైపులా నిర్మాణ పనులను అసమర్థత నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న చూసి చూడనట్లు ఉండడం ఉండడం సిగ్గుచేటని ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు ఏమి చేశామో అని ఆత్మ విమర్శ చేసుకోవాలని ఇకనైనా తక్షణమే స్పందించి అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, అండర్‌పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్, బందెల సుభాష్, ఉపాధ్యక్షులు జట్ట సిద్ధులు, పగడాల శ్రీనివాస్, వడ్డేమాన్ కిషన్, పత్తి రాములు, కటకం వెంకటేష్, పూల హనుమంతు, కుడికాల మురళి, బండ శ్రీనివాస్, చిట్టిమిల్ల సిద్దులు, స్వామి, గుడుకుంట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్దిదారులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో దళిత బంధు లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరుతూ లబ్దిదారులతో కలిసి అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తొండ గ్రామంలో దళిత బంధు పథకంలో భాగంగా గేదేల యూనిట్‌కు కొంతమంది లబ్దిదారులకు పది లక్షలకు గాను కేవలం నాలుగు గేదేలు మాత్రమే ఇచ్చి యూనిట్ పూర్తయిందని చెప్పడంతో ఆందోళనకు గురైన లబ్దిదారులకు మద్దతుగా గత కొద్ది రోజులుగా అఖిలపక్ష కమిటీ చేస్తున్న పోరాటంలో గ్రీవెన్స్ డే రోజున కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి వారికి న్యాయం చేయాలని చెప్పామని వివరించారు. వెంటనే విచారణ కమిటీని వేయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఎస్సీ కార్పోరేషన్ ఈడి శిరీషకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జీఎస్‌టి పేరుతో లబ్దిదారుల నుండి తీసుకున్న డబ్బులను రికవరీ చేయించాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి



కందుకూరి సోమన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్, సిపిఎం నాయకులు కడెం లింగయ్య, బిజెపి నాయకులు సంతోష్‌నాయక్, వైఎస్సార్ టిపి నాయకులు యాకన్న, పరమేష్, ఎంసిపిఐయు నాయకులు రమేష్, కందుకూరి శ్రీను, గుగులోత్ శ్రీను, సోమేష్, లబ్దిదారులు రామచంద్రు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కౌన్సిలర్లపై చైర్మన్ రాజు అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**చౌటుప్పల్, మే 15 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ సిపిఎం కౌన్సిలర్లపై చేసిన ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సిపిఎం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్ దండ హిబిందు అరుణ్‌కుమార్‌లు అన్నారు. సోమవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ గత మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో నాటి టిఆర్ఎస్, సిపిఎం నాయకుల మధ్య ఒప్పందం మేరకే సిపిఎం కౌన్సిలర్లమైన తాము మద్దతు ఇచ్చామని, ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు తమ ఇండ్లపై, కార్యాలయంపై, తమపై భౌతిక దాడులు సైతం జరిగిని



భరించామన్నారు. ఇవన్ని మర్చిపోయి చైర్మన్ మాపై చిల్లర ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఎం పార్టీ కౌన్సిలరులుగా అనేక సార్లు కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించడం జరిగింద న్నారు. సిపిఎం పార్టీకి చెందిన వైస్ చైర్మన్‌గా ఉన్న తనకు కనీస గౌరవం ఇవ్వకుండా మున్సిపల్ సమస్యలు పరిష్కరించకుండా చైర్మన్ నిరంకుశంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ నేపధ్యంలోనే మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల నుంచి వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడం కోసం తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో చైర్మన్ రాజును చూసి మద్దతు ఇవ్వలేదని, టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. తమపై ఆరోపణలు చేయడం ఆశాకంపై ఉమ్మినట్లేనని వారు ఆరోపించారు. చిల్లర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## వడదెబ్బపై అవగాహన

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ బిచ్చునాయక్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలు వడదెబ్బకు గురైతే తీవ్రమైన జ్వరం శరీర ఉష్ణోగ్రత 102, తలనొప్పి, తల తిప్పడం, వికారం, వాంతులు, చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, రక్తపోటు, బి.పి తగ్గుట, తికమక పడుట , మూర్ఛ, కడుపులో తిప్పడం, నీళ్ల విరేచనాలు, నాలుక పిడస కట్టడం, శరీరానికి కావాల్సిన నీరు లభించక గుండె, మూత్ర పిండాలు, పనిచేయకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉపాధిహామీ కూలీలు ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం



4 గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు. తరచుగా మంచినీళ్ల తాగాలని, చేతి రుమాలు, టోపీ ధరించాలని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని డిపోల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, పంచాయతీ సెక్రటరీ రాజు, సంధ్యరాణి, రమేష్, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ప్రారంభిస్తున్న ఎంపిపి

**తిరుమలగిరి 15 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో క్రీడా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ క్రీడోత్సవాల్లో భాగంగా సిఎం క్రీడ కప్ పోటీలను ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత తాటిపాముల, తొండ జట్ల మధ్య కబడ్డీ పోటీలను సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడల్లో రాణించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాతవాహనరావు, ఎంపిటి మారయ్య, కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, పిఈటి రాజీవ్, క్రీడల ఇన్‌చార్జి రణధీర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా శాలిని

**తుంగతుర్తి 15 ప్రభాతవార్త**

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా రాచర్ల శాలిని సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ బదిలీలో భాగంగా తుంగతుర్తికి వచ్చారు. ఈ మేరకు ఆమెకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పూల్‌సింగ్, న్యాయవాదులు జ్ఞానసుందర్, జిలకర చంద్రమౌలి, రాజారాం, సతీష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి ప్లాటు స్థలం అడగకపోతేనే ధాన్యం కొనుగోలు చేస్తాం

ఆలేరు, మే 15, ప్రభాతవార్త:



ఇంటి ప్లాటు స్థలం అడగకపోతేనే ధాన్యం కొనుగోలు చేస్తామని ఆలేరు మండల కేంద్రంలో గొలనుకొండ గ్రామంలో సోమవారం రోజున సంఘటన చోటుచేసుకుంది. స్థానిక రైతులు తండ జ్యోతి, తొండ యాదగిరి, తండ ఉప్పలయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కల్లాల వద్ద దాన్యం కొనుగోలు చేయకపోవడం కన్నీటి గోస, ఆలేరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అధికారుల వితండవాదం చేస్తున్నారని, లిఖితపూర్వకంగా ప్లాటు వద్దని రాసిస్తే దాన్యంని కాంటాకు వేస్తాం అని లేకపోతే కొనుగోలు చేయమని ఎవరు ఏమి చేస్తారో చేసుకోండని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ప్లాటుకు రైతులు విక్రయించే దాన్యానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్న రైతులు అనంతరం ఇలాంటి షరతులు లేకుండా దాన్ని కొనుగోలు చేయాలని కల్లం వద్ద నిరసనకు దిగారు, రైతుల నిరసన దర్నాకు తెలంగాణ బీసీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బీమగాని హరిబాబు సంఘీబావం తెలిపి దాన్యం కొనుగోలును వెంటనే ప్రారంబించాలని డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారానికి సిఎం చొరవ చూపాలి

చండూరు,15మే,ప్రభాతవార్త:



వివోఏల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వివోఏల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న గ్రామాలలో సేవ చేస్తున్న వివోఏల కృషిని ప్రభుత్వం వెంటనే గుర్తించి, వారిని క్రమబద్దీకరించాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వారి సేవలు అభినందనీయం అని ఆటువంటివారికి తక్షణమే ఆరోగ్య భీమా కల్పించాలని అన్నారు. పనిభారాన్ని తగ్గించి వారికి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరివీడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వివోఏల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఓఎల మండల అధ్యక్షులు పడసబోయిన యాదగిరి, మండల కార్యదర్శి అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, సుగుణ, జక్కలి యాదమ్మ, లెంకల రాణి, మాదగోని అరుణ , బోయపల్లి అమృత, గుడిసె కవిత, పుష్పకుమారి, ఆవుల సులోచన, మోక్షరాణి, నారపాక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్పు

### జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, మే 15, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సిఎం కప్ అని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈఓ శాంతమ్మ తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడలను ప్రారంభించి వారు మాట్లాడుతూ క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం సంతోషకరమని అని అన్నారు. క్రీడల ద్వారా గ్రామీణ క్రీడాకారులకు తమ ప్రతిభను జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం ఏర్పడుతుందని అంతేకాకుండా గొప్ప క్రీడాకారులను గుర్తించి వెలుగులోకి తెచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంత మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తన ప్రతిభను సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఎంపిటిసి నరసింహస్వామి, కోచ్ మహమ్మద్ బాబర్, జంగారెడ్డిగూడెం సర్పంచ్ తండు జానమ్మ పాల్గొన్నారు.

## క్రీడాకారులలోని నైపుణ్యం తీసుకొచ్చేలా సిఎం కప్ క్రీడాపోటీలు

అడవిదేవులపల్లి మే 15 ప్రభాతవార్త

గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాన్ని వెలికి తీసుకొచ్చేలా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు మండలస్థాయిలో సిఎం కప్ క్రీడాపోటీలను మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిపి బాలాజీనాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏరా ్పటు చేసిన ముఖ్యమంత్రి కప్-2023 క్రీడాపోటీలను ఆయన ఎస్ఐ హరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడ -కారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కప్ క్రీడాపోటీలు దోహద పడతాయని అన్నారు. క్రీడాపోటీలు గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం



జరుగుతుందన్నారు. క్రీడాకారులు క్రీడలలో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు. రాష్ట్రంలో క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉండి ప్రోత్స హిస్తుందని, జాతీయస్థాయిలో క్రీడాకారులు గొప్పగా రాణించి రాష్ట్రానికి ఎన్నో విజయాలను అందించాలనికోరారు. అనంతరం ఎస్ఐ హరిబాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత తప్పు ్రోవ పట్టకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండటానికి క్రీడలు కొంత దోహదపడతాయని తెలి పారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేన్నైనా సాధించ వచ్చని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో షరీఫ్, ఎంఆర్‌వో రఘు, ఎంపివో లలిత, మండల వైద్యాధికారి డా.ఉపేందర్, ఆర్ఐ రామకృష్ణ, సూపరిండెంట్ ఎండి.అమీర్ అలీ, జూనియర్ అసిస ్టంట్ శంకరాచారి, జడ్‌పిహెచ్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్‌అలీ, ఎం.రవి కుమార్, ఎ.తిరుపతి, డి.పుల్లయ ్య, పి.వెంకట రెడ్డి, బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మండల స్థాయి సిఎం కప్ క్రీడలను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడ్, మే 15, ప్రభాతవార్త: .

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వేసవి కాలంలో గ్రామాలలో స్నేహ పూర్వక వాతావరణం ఏర్పాటు చేసుకొని యువతి, యువకులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కప్ పేరిట రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ రోజు ముఖ్య అతిధిగా పాల్గొని మండల స్థాయి క్రీడలను నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ సిఎం కప్ కింద 2023 సంవత్సరం నుంచి గ్రామంలో ఉన్న క్రీడాకారులందరికి వాళ్ళకున్న నైపుణ్యానికి వెలికితీత కోసం ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మన చిన్నతనంలో 2014 ముందల ఇదివరకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఈనాడు కూడా గ్రామంలో ఉన్నటువంటి పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యనభ్యసించడానికి గురుకుల పాఠశాలలు పెట్టాలని ఆలోచన ఎన్నడు వాళ్ళకు రాలేదు. తెలంగాణ సాధించుకున్న తరువాత సిఎం కేసిఆర్ నాయకత్వంలో పేద పిల్లలు చదువుకోవడానికి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి గురుకులలో చదువుతున్న పిల్లలందరికి ఆట నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా అలాగే వాళ్ళ ప్రతిభ గమనించి వాళ్ళకు మంచి గుర్తింపు ఇచ్చే విధంగా



మంచి ఆలోచనతో విద్యార్థులకు ఈరోజు సిఎం కప్పుగా ముందుకు తీసుకొచ్చిన నాయకుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. ప్రతి ఒక్క పిల్లలు అన్ని రంగాల్లో కబడ్డి, వాలీబాల్, క్రికెట్, కోకో ఇలా రకరకాల ప్రతి ఒక్క ఈవెంట్స్‌లో కొండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు పెట్టి వాళ్ళను ఖచ్చితంగా నెక్స్‌లెవల్‌లో మన రాష్ట్రాన్ని రిఫరెన్స్ చేసి వాళ్ళని తీర్చిదిద్దే విధంగా రోజు ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం నిజంగా చాలా హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి,జిల్లా నాయకులు పోలెని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు నాగరాజు నాయక్, చాడ చక్రవర్తి, కామల్ల నరసింహ, బద్రి యాదయ్య, బొమ్ము బాలమల్లయ్య, మండలి రాములు, మర్రి సైదులు, సల్వాజి నగేష్, చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, రోటి మల్లయ్య, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వీరాజ్, మండల సీనియర్ నాయకులు ద్వైద శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, భాషపాక యాదయ్య, తరి వెంకటయ్య, దాసరి యాదయ్య, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాలశ్రీను, ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, టివైఎస్ ఆర్గనైజర్ వెలుగు శంకర్, టి. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్, శివర్ల శ్రీను, మేకల అమరేందర్, ఆవుల కుమార్, ఒడిత్య తానేష్, కమ్మల రాములు, సైదిరెడ్డి మేడి లింగయ్య, రేపాక సైదులు, పగిల్ల రమేష్, తరి యాదయ్య, పోలేని నరసింహ,జలగం సదాకుమార్, శివ , మారపాక వెంకటయ్య, సయ్యద్ బాబా, దండు యాదయ్య, దోటి శ్రీను, వెంకట్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## గంగదేవమ్మ తల్లి పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి, మే 15, ప్రభాతవార్త:



భీమారం గ్రామంలో జరిగిన గంగదేవమ్మ తల్లి పండుగకి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మరియు వారి కుమారుడు డాక్టర్ బడుగుల యశ్వంత్ యాదవ్ హాజరై బోనాల సర్పణ సందర్భంగా అక్కడి వారితో కలిసి బేరి వాయించి అనంతరం అమ్మవారి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మట్టపల్లి లింగయ్య, కొరివి వీరస్వామి, పెద్దగొల్ల జానయ్య, భయ్య లివిన్, వంశీ, శివ యాదవ్, శ్రీకాంత్, ఎల్లయ్య, కొమ్ములు మరియు తదితరులు ఉన్నారు.

## ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిద్దాం

తిపురారం,15మే,ప్రభాతవార్త:

ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా శిబిరాలు దోహదపడతాయని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ నెల 15నుండి 17వరకు



నిర్వహించే సిఎం కప్ క్రీడలను జెడ్‌పిటిసి ధనావత్ భారతి, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిపి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 15నుండి 36 సంవత్సరాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్రీడలవల్ల తమలోదాగి ఉన్న క్రీడలను వెలికి తీయడంతో పాటు స్ఫూర్తిని చాటవచ్చన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ క్యార్యక్రమంలో మిర్యాలగూడ క్లస్టర్ ఎపిడి నాగయ్య, ఎంపిడివో అలివేలు మంగమ్మ, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంపివో దూపాటి భిక్షం రాజు, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ధనావత్ బాస్కర్‌నాయక్; అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ప్రధానోపాధ్యాయులు అఆవూరి వెంకన్న నాయక్, పలువురు పిఈటిలు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. మే 15:*
తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల శాఖ అద్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేఈసఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. ఈక్రీడా పోటీలలో 15 నుంచి 36 సంవత్సరాల యువతి యువకులు పాల్గొనేందుకు అర్హులని, ఈనెల 17వ తేదీ వరకు మండల స్థాయిలో క్రీడలు జరగతాయన్నారు. జిల్లా స్థాఇలో గెలుపొందిన



జట్లు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం క్రీంగడాకారులను పరిచయం చేసుకొని వారితో అటలు అడి ఉత్సాహాపరిచారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, అంగోతు భగవాన్‌నాయక్, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, కొమ్మబోయిన చంద్రశేఖర్‌గౌడ్, మాతంగి కాశయ్య, వినయ్‌రెడ్డి, పగడాల సైదులు. అంజాద్‌ఖాన్, మక్బూల్, జలీల్‌ఖాన్, కోటపాటి మధుబాబు, రావులపాటి ఎల్లయ్య, రమేష్, మారుపాక మల్లిఖార్జున్‌గౌడ్, ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, గుండా కృష్ణమూర్తి, షరీఫ్, పీడీ వెంకటరమణారెడ్డి, పీఈటీలు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### -ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్

*గరిడేపల్లి, మే15, ప్రభాతవార్త*
రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు చేపట్టిన సిఎం కప్ 2023ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సోమవారం నిర్వహించిన సిఎం కప్ 2023 క్రీడాకార్యక్ర మాలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. రోజురోజుకు మారుతు న్న ఆహారపు అలవాట్లు అనేక అనారోగ్యాలకు దారితీస్తున్నాయని, ఇటువంటి సమయంలో విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని దాని ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్నారు. అటువంటి క్రీడల పట్ల ఆసక్తితో పాటు సంబంధిత క్రీడలలో నైపుణ్యతను వెలికితీసేందుకు ఈకార్యక్రమాన్ని



చే పట్టినట్లు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం అన్నిరంగాలతో పాటు క్రీడారంగాన్ని కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న క్రీడల ద్వారా పెంపొందించుకుని జాతీయస్థాయిలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నై పుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులకు జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. గ్రమసర్పంచు జోగు సరోజనమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్‌పిటిసి పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, ఎం పిడివో వనజ, జెపిఆర్ ఫౌండేషన్ కోశాధికారి, మాజి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు అరవిందరెడ్డి, ఉపసర్పంచు, వార్డు సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*గరిడేపల్లి, మే15, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోగా ఇద్దరికి తీవ్రగాయాల య్యాయి .గరిడేపల్లిలోని గుండాలమిట్ట ప్రాంతా నికి చెందిన షేక్ సైదులు(35) అనే వ్యక్తి మోటారుసైకిల్‌పై వెళ్తుండగా లారి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సైదులు తన కుమారుడుకి సంబందించిన శుభకార్యం సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా గరిడేపల్లిలోని అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద మోటర్‌సైకిల్‌పై తన సోదరుడు లాల్, బావ అబ్బాస్‌తో కలిసి అప్పన్నపేట నుంచి గరిడేపల్లి వైపుకు వస్తుండగా కోదాడు నుంచి మిర్యాలగూడ వైపుకు వెళ్తున్న లారి వెనుక నుంచి ఢీకొనడంతో బైక్‌పై ఉన్న సైదులు చనిపోగా లాలు, అబ్బాస్‌కు తీ వ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని చికిత్సకోసం హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.
చనిపోయిన సైదులు కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా భార్య, ఇద్దరు పిల్లలున్నారు. జరిగిన సంఘటనపై గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజుర్‌నగర్ ఆసుప త్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.



## సిఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలి

### - ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు

*మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో సోమవారం మండలస్థాయి సిఎం కప్ ఆటలపోటీలను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సే న్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లా డుతూ అన్ని గ్రామాల నుండి యువ పురుషులు, యువ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఆటల పోటీలను వి జయవంతం చేయాలని పిలుపునిచా ్చరు. మేళ్ళచెరువు మండలం నుండి జిల్లాస్థాయి ఆటల పోటీలకు, రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు భారీ సంఖ్యలో పాల్గొనే విధంగా ఎంపిక కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాజేంద్రబాబు,రషీద్, ఉపేందర్, రామకృష్ణ, నారాయణరెడ్డి, నాగుల్‌మీరా, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పద్మ, పవన్‌కుమార్,గు రవారెడ్డి, రవీ ంద్రతోపాటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## చిట్టిపోలు కృష్ణయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త. మే 15:*



హాలియా మున్సిపాలిటీకి చెందిన చిట్టిపోలు కర్ణసాగర్ తండ్రి చిట్టిపోలు కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేసి కర్ణసాగర్‌కు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్‌గౌడ్, కోటపాటి మధుబాబు, వినయ్‌రెడ్డి, పగడాల సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కొడుకుల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. మే 15:*



హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన తల్లికొడుకులు ఒకే రోజు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా దాహన సంస్కరణలకు 5వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ఏ కుటుంబానికి అపద వచ్చినా సాపద వచ్చినా పార్టీలకతీతంగా , కులాలకతీతంగా అపదలో ఉన్న ప్రతి కుటుంబానికి తనకు తోచిన విధంగా అర్ధిక సహాయం చేయనున్నట్లు తెలిపారు. అయన వెంట కీసరి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెకటర్ నల్లబోతు వెంకటయ్య, లింగాల యశ్వంత్, అనుముల సాయికుమార్, పేరూరు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాపూర్ణాహుతి ఉత్సవం

*మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సోమ వారం మహాపూ ర్ణాహుతి ఉత్సవం, వివిధ హోమము లు, కోటిసార్లు రామనామ జపోత్సవ కార్యక్రమం, విశేషఅర్చనలు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జ రిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, ఆలయ అర్చకులు సుదర్శనం మోహన కృష్ణమా చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనా న్నరు.

# యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సిఎం కప్ క్రీడలు

దామరచర్ల మే 15 ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సిఎం కప్‌క్రీడలు ఏర్పాటు చేయడం జరిగిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పలు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములను స్పోర్టివ్‌గా తీసుకోవాలని, క్రీడల వలన స్నేహభావం, శారీరక ధారుద్యం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధీరావత్ నందిని, జడ్పిటిసి ఆంగోతు ల లితా హాతీరాం, మండలపార్టీ అధ్యక్షుడు దుర ్గంపూడి నారాయణరెడి ్డ, కుందూరు వీరకోటిరెడ్డి, ఎండి.యూసుఫ్,పడిగపాటి కోటిరెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, ఎంపిడివో జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రొహ్సహించేడమే ప్రభుత్వ లక్ష్యం

### రాజ్యసభ సభ్యులు బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, మే 15 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను మరింత ప్రోత్సాహించాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సిఎం కప్ క్రీడాపోటీలను వారు ప్రారంభించారు.అనంతరం మహిళా కబడ్డీ క్రీడలను టాస్ వేసి ప్రారంభించి వారితో కలిసి కాసేపు కబడ్డీ ఆడారు. అనంతరం వారివురు వాలీబాల్‌తో సర్వీస్ చేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా బడుగుల,చిరుమర్తిలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులతోవాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గ్రామాలకే పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చి వారిని మరింత ప్రోత్సాహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ 2023 క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లోని అథ్లెటిక్స్,కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,ఫుట్బాల్, విభాగాలలోని క్రీడాకారులు సిఎంకప్ మండల స్థాయి టోర్నమెంట్ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోశిక బాలకృష్ణ, ఎంపిపి జెలా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసి ఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిడిఓ పోరెళ్ల సునీత, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ మహ్మద్ ఆథర్ ఫర్వేజ్, మండల విద్యాధికారి మేక నాగయ్య, ఎస్ఐ దాచేపల్లి విజయ్ కుమార్, ఏపిఓ కె.రామ్మోహన్,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరిక్రిష్ణ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గుర్రం సైదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి, పాఠశాల పిడి విజయ్‌కుమార్, పీఈటీలు రాజశేఖర్, శ్రీకాంత్,సైదులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - ప్రతి ఇంటికి సంక్షేమపథకాలు
### - ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ మే 15 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో బతికేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని కా ్యంప్ కార్యాలయంలో మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామపంచాయితీలో గల నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో గత 30 ఏళ్లుగా పని చేస్తున ్న ప్రైవేట్ కార్మికులకు, రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు, అలాగే ఇళ్ల స్థలాలు లేని 60మంది నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రా ష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రా ష్ట్రంలో వివిధ రకాల సంక్షేమపథకాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. మఠంపల్లి మండల నాయకులు మన్నెం శ్రీనివాసరెడ్డి, గుండా బ్రహ ్మరెడ్డి, ఎంపిపి పార్వతికొండానాయక్, మట్టపల్లి గ్రామసర్పంచ్ దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, ఉప సర ్పంచ్ దాట్ల రంగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు కంబాల మురళి, దాసరి వెంకటేష్, ఆలేటి నాగలక్ష్మి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2023 క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

పెద్దవూర, మే 15 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జిల్లా యువజన మరియు క్రీడలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరైయ్యారు. ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలతో కలిసి సీఎం కప్ క్రీడా పోటీలను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ క్రీడల సందర్భంగా కాసేపు క్రీడాకారులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు ఆడి క్రీడాకారులను ఉత్తేజపర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, స్థానిక ఎంపిపి శ్రీమతి అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ ఎంపిపి భగవాన్‌నాయక్, అనుముల మండల ఎంపిపి సుమతిపురుషోత్తం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెన్నం రంజిత్‌యాదవ్, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చంద్యానాయక్, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య, కేకేతండా సర్పంచ్ శంకర్‌నాయక్, పోతునూర్ సర్పంచ్, నాయనవానికుంట సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయక్, ఉపసర్పంచ్ విక్రంరెడ్డి, అనుముల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పుట్లూరు రాజశేఖర్‌రెడ్డి, మండల యువ నాయకులు వినయ్‌రెడ్డి, పగడాల సైదులుయాదవ్, చంద్రశేఖర్‌గౌడ్, మాతంగి కాశయ్య, నడ్డి సత్యంయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, రమావత్ రవికుమార్‌నాయక్, మిట్టపల్లి శ్రీనివాస్, అంజాద్‌ఖాన్, రవినాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బంగారు మైసమ్మ ఆయుధపూజ

దామరచర్ల మే 15 ప్రభాతవార్త



మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన బంగారు మైసమ్మతల్లి జాతరలో చివరి ఘట్టమైన ఆయుధపూజకార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జాతరలో ప్రత్యేకంగా వినియోగించిన ఆయుధాలకు శాస్రోక ్తంగా పూజలు నిర్వహించి మళ్లీ జాతర వరకు యధాస్థానంలో నిక్షేపం చేశారు. ఈ కార్య క్రమంలో వంశపారంపర్య పూజారులు, ఆలయ చైర్మన్ ధీరావత్ భాష్యనాయక్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, మాజీ చైర్మన్ పాచ్యనాయక్, మహాంకాళి సైదులు, అచ్చునపల్లి నాగయ ్య, మహాంకాళి లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కఫ్ క్రీడలు : ఎంపిపి

డిండి, మే 15 ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా సిఎం కఫ్ క్రీడలు డిండి ఎంపిపి మాధవరం సునీత జనార్దన్‌రావు అన్నారు. సోమవారం డిండి మండల కేంద్రంలోని ఆర్పీఆర్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న సిఎం కఫ్ క్రీడాపోటీలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటిలు గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. సిఎం కఫ్ క్రీడల నిర్వహాణకు సిఎం కెసిఆర్ రూ. 3.60కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం, ఉన్నత విద్య అభ్యాసం కోసం 0.5శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని,క్రీడలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. క్రీడల వల్ల శరీర దృఢత్వంతోపాటు సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు.ప్రభుత్వం-క్రీడాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు,ఏడిఏ వీరప్ప,సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న,ఎంపీటీసీలు రాధిక, వెంకటయ్య,ఎస్సై సైదులు,సూపరేండెంట్ డానియల్,ఏపీఓ జయరాజ్,పిఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలు

### - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ మే 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్ ఆస్ప త్రులకు దీటుగా ప్రభుత ్వ ఆస్ప త్రులను బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరుగుతుందని హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రూ.కోటి 25లక్షల నిధులతో డయాలసిస్, బ్లడ్‌స్టోరేజీ విభాగం నూతనభవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులను గత పాలకులు పట్టించుకోలేదని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రోగులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ మున్సి పల్ చైర్‌పర్సన్ గెల్లి అర ్చన రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పులసైదిరెడ్డి, సూపరిండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, నక్క రవికుమార్‌గౌడ్, శ్రీకాంత్, వైద్యసిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన

త్రిపురారం,15మే,(ప్రభాతవార్త):



ప్రస్తుత సమాజంలో వయసుతో సంబంధం లేకుండా సంభవిస్తున్న అకాల గుండెపోటుపై ప్రజలలో అవగాహన కలిగిఉండాలని ఎంపిపి అను ముల పాండమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డియో పలిమినరీ రిసాస్‌టేషన్ (సిపిఆర్)పై వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఆకస్మికంగా గుండె పోటుకు గురైతే 3నిముషాలలో హార్ట్ బీట్ ఈ సిపిఆర్ పద్ధతి ద్వారా తక్షణ చికిత్స చేసేందుకు అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జీవిత రక్షణకు దోహదం చేసే ఈ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంపీవో దూపాటి భిక్షం రాజు, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు రెవెన్యూ , పంచాయితీ రాజ్, పోలీస్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెలుగు సూర్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

గుర్రంపోడ్, మే 15, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల కేంద్రంలో మండల ఉపాధ్యక్షుడు వెలుగు రవి సోదరుడు వెలుగు సూర్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, ఎంపిపి వజ్జ ధనుంజయ, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, ఎంపిడిఒ శ్రీపాద సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి పోలె చక్రవర్తి,జిల్లా నాయకులు పోలెని ముత్యాలు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, సర్పంచ్‌లు నాగరాజు నాయక్, చాడ చక్రవర్తి, కామల్ల నరసింహ, బద్రి యాదయ్య, బొమ్ము బాలమల్లయ్య, మండలి రాములు, మర్రి సైదులు, సల్వాజి నగేష్, చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, రోటి మల్లయ్య, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షులు కుప్పు పృథ్వీరాజ్, మండల సీనియర్ నాయకులు దైద శ్రీనివాస్‌రెడ్డి, మేకల వెంకటరెడ్డి, భాషపాక యాదయ్య, తరి వెంకటయ్య, దాసరి యాదయ్య, మండల బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఏలుకొండ నగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంగరాల శ్రీను, ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, టిఫైఎస్ ఆర్గనైజర్ వెలుగు శంకర్, టి. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్, శివర్ల శ్రీను, మేకల అమరేందర్, ఆవుల కుమార్, ఒడిత్య తనేష్, కమల్ల రాములు, సైదిరెడ్డి మేడి లింగయ్య, రేపాక సైదులు, పగిల్ల రమేష్, తరి యాదయ్య, పోలేని నరసింహ,జలగం సదాకుమార్, శివ , మారపాక వెంకటయ్య, సయ్యద్ బాబా, దండు యాదయ్య, దోటి శ్రీను, వెంకటరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగాదేవమ్మ శ్రీ లింగమంతుల స్వామి జాతరలో పాల్గొన్న దైద రవీందర్

కేతేపల్లి, మే 15, (ప్రభాతవార్త):



కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో యాదవ సోదరులు నిర్వహించే శ్రీశ్రీశ్రీ గంగాదేవమ్మ శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొని అమ్మవారు స్వామివారిని దర్శించుకొని యాదవ సదరులు సాంప్రదాయంగా వాయించే డోలును స్వయంగా డోలు వాయిస్తూ భక్తులకు ఉత్సాహాన్ని ఇస్తూ దేవాలయానికి తన వంతు విరాళం అందజేశారు. కేతేపల్లి సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, కేతేపల్లి యంపిపి పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షులు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, మాజి సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కొప్పోలు గ్రామశాఖ అధ్యక్షులు కప్పల సైదులు, చింతమల్ల అనిల్‌కుమార్, రాంచంద్రు, గడ్డం బచ్చయ్య యాదవ్, పెద్దగొల్ల లింగస్వామి, జానయ్య, కంచర్ల సైదులు, ఉప్పల వెంకన్న, మట్టపల్లి జగన్ యాదవ్, ప్రభాకర్ సతీష్, నోముల రామకృష్ణ, కంచర్ల నాగయ్య, చిన్న నాగయ్య, లింగస్వామి, బుర్ర భార్గవ్, అర్వ కిరణ్‌కుమార్, ఎండి యూసుఫ్, కంచర్ల నంబర్, పందిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు బిజెపీ కౌన్సిలరైన నన్ను మాట్లాడినివ్వకపోవడం లేదు

**-నిధులన్ని వారి స్వంత వార్డులకే మళ్లించుకుంటున్నారు..**

**-రేవణపల్లిలో ఏ సమస్య పరిష్కారం కానివ్వడం లేదు ..**

**-బిజెపీ కౌన్సిలర్ సురకంటి జ్యోతి**

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

మున్సిపల్ సమావేశంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మండలంలోని రేవణపల్లి కౌన్సిలర్ సురకంటి జ్యోతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆ పత్రిక ప్రకటనలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు అందరూ కలిసి బిజెపీకు చెందిన నన్ను మాట్లాడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది మాట్లాడనివ్వకుండా పదే పదే తనకు అడు పడుతున్నారని, ఏ సమస్య పరిష్కారం కొరకు చర్చ జరగనివ్వడం లేదని, పోచంపల్లి మున్సిపల్‌లో నిధులు రూ.4,50 లక్షలు వస్తే ఒక చైర్మన్ వార్డులోనే రూ.1,18 లక్షలు సొంత వార్డులో కేటాయించి, రేవణపల్లి వార్డులో మాత్రం సుమారు రూ.22లక్షలు మాత్రమే కేటాయించి ఆ పనులకు చైర్మన్ అడ్డుపడి మనసికంగా ఇబ్బంది పెడితే తను అడిషనల్ కలెక్టర్‌ని ఆశ్రయించి తన వార్డులో పని చేయించుకోవడం జరిగిందని అన్నారు. తర్వాత మరల పోచంపల్లి మున్సిపల్‌కి టీయుఎఫ్ఐడిసీ నిధులు రూ.5,95 లక్షలు వస్తే చైర్ పర్సన్ కొన్ని వార్డులకు రూ.50,00000, రూ.60,00000, రూ.45 లక్షలు కేటాయింపులు జరుపుతూ రేవణపల్లి గ్రామానికి చిన్న చూపుతో రూ.30,00000ల మీటర్లు మాత్రమే పెట్టడం జరిగింది. రేవణపల్లి గ్రామం మున్సిపల్‌లో విలీనం అయిన తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రధానంగా డ్రైనేజీ సమస్య రేవణపల్లి మెయిన్ రోడ్డు నుంచి శివారెడ్డి గూడెం, ఇంద్రియాలు వెళ్లే రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉందని, అదేవిధంగా రెండు అంగన్వాడీలు ఉంటే పక్కా భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేవణపల్లి స్మశానం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, కావున ఎమ్మెల్యే ప్రజలపై దయ ఉంచి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ తనకే అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి అక్రమాలకు ఒక మహిళ కౌన్సిలర్‌గా తన పోరాటం మాత్రం ఆగదని అన్నారు.

## నైసా కిరణ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

సూర్యాపేట, మే 15, (ప్రభాతవార్త):



జాతీయ మైనారిటీ కమిషన్ ప్యానల్ సభ్యులు డాక్టర్ నైసా కిరణ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నందు జాతీయ మైనార్టి కమిషన్ ప్యానల్ సభ్యులు డాక్టర్ మేష కిరణ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీల కోసం అమలవుతున్న పథకాలు మైనార్టీల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి రంగాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కిషోర్‌కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అదికారి టీ. విజయేందర్‌రెడ్డి, ఉర్దూ అధికారిని వృక్షాలు సుల్తానా సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలు గంగరాపు ముతమ్మ కుటుంబానికి ఎంపీటీసీ కవిత ఆర్థిక సహకారం

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన గంగరాపు ముతమ్మ ఆదివారం మరణించగా విషయం తెలుసుకుని వారి కుటుంబానికి స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మృతురాలు ముతమ్మకి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మండల ఐతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మహిళ మండలి అధ్యక్షురాలు పోలిపురం అరుణ, తవిటి లక్ష్మి, గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ నాతి రాజు, ప్రతికంఠం శంతన్‌రాజు, గట్టు శంకర్, గట్టు శ్రీను, ఎలగందుల మల్లయ్య, కోరే కనకయ్య, గంగరాపు చంద్రయ్య, ఇంజమూరు నరసింహ, బొడ్డు నవీన్, యాస మహేందర్, నాతి మల్లిఖార్జున్, మల్గా క్రాంతి, గడ్డం సతీష్, కదిరే నవీన్, హైమద్, పంజాల రాజు, చేపూరు సోమేశ్వర సాయి, ఎలగందుల సాయి, లోడి ప్రదీప్, తవిటిరాజు, పరుశురాం, రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఒకేరోజు ముగ్గురు మృతి

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):







యాదగిరిగుట్ట దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి యాదగిరిగుట్ట కొండ కింద గల లక్ష్మి పుష్కరిణిలో స్నానం చేస్తుండగా ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతుడి వివరాలు బోయిన రమేష్(30), చేడిగిద్ద గ్రామం, నవాబ్‌పేట మండలం, వికారాబాద్ జిల్లా వాసిగా గుర్తించారు. అదేవిధంగా కొండ కింద స్వామివారి పుష్కరిణికి సమీపంలో గల గండి చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన ఇద్దరు యువకులు మృతిచెందారు. యాదగిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పవన్(19), దండే కార్తిక్(22) ఆదివారం రోజున యాదగిరిగుట్టకి దర్శనం కొరకు వారి బంధువులతో కలిసి వచ్చారు. ఆదివారం దర్శనం చేసుకుంటాం అని వాళ్ళు బంధువులకు చెప్పి వెళ్ళి తిరిగి రాలేదు. ఈ విషయంపై సోమవారం మధ్యాహ్నం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో వాళ్ళ బంధువులు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసారు. సోమవారం సాయంత్రం గండి చెరువులో రెండు మృత దేహాలు తేలడంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీస్ వారు అక్కడికి వెళ్లి చెరువులో ఉన్న వారిని బయటకి తీసి వారిని గుర్తించగా పై వ్యక్తులుగా తేలింది. ఈ విషయం వెంటనే వారి బంధువులకు తెలపగా వారు అక్కడికి వచ్చి వారిని గుర్తించిన తరువాత మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# భాదితుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి: ఎస్పీ అపూర్వరావు

ప్రభాతవార్త, నల్లగొండ

భాదితుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని జిల్లా ఎస్పీ అపూర్వరావు అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాధులను భూ సమస్యలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపై ఫిర్యాధులు రావడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాధుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాధులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా



స్పందించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాధుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భాదితుల యొక్క ప్రతి ఫిర్యాధును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ధర్నా

దేవరకొండ,15మే,ప్రభాతవార్త:

మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కళ్యాణ్ నాయక్ హాజరై మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, పలుమార్లు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు పట్టించుకోక పోవడం ధారుణమన్నారు. గ్రామంలో 40 వ్యవసాయ మోటార్లకు ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో మోటార్లు కాలిపోయి, పంటలు ఎండిపోతున్నాకని ఆవేధన వ్యక్తం చేశారు. లోవోల్టేజితో వీధిదీపాలు, ఇళ్లలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిదంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ లేకపోవడంతో మూగజీవాలు విద్యుత్ షాక్‌కు గురై మరణిస్తున్నాయని అన్నారు. విద్యుత్ సమస్యపై పలుమార్లు ఏఈకి



ఫోన్ చేసినా స్పందించడం లేదని ,అధికారులు తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడిఈకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గుండాల అంజయ్య, చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లేష్‌నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సురేష్ నాయక్, అనిల్, ప్రశాంత్, రైతులు నర్యానాయక్, హరిసింగ్, శ్రీను, లచ్చు , జయేందర్, శివ, వినోద్, రమేష్, హన్ని తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలను జ్యోతిప్రజ్వలన చేసిన ప్రారంభించిన ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, మే 15, ప్రభాతవార్త:



స్థానిక నకిరేకల్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న సియం కప్ పోటీలను సిఎం కప్ క్రీడల కన్వీనర్ నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రతిభావంతమైన క్రీడాకారులను వెలికితీసి వారికి మంచి భవిష్యత్తును కల్పియడమే మన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రధాన ఉద్దేశమని నకిరేకల్ మండలంలోని క్రీడాకారులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## పాచిల్లలో కంటి వెలుగు వైద్య శిబిరం

గుండాల ప్రభాతవార్త:



పాచిల్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో దృష్టిలోపం ఉన్న వారికి ప్రాథమిక పాఠశాల వద్ద వైద్య సిబ్బంది కంటి పరీక్షలు సోమవారం నిర్వహించారు. కంటి పరీక్షలు చేసుకున్న పిదప అవసరమైన వారికి కళ్ళజోళ్ళు, మెడిసిన్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పందుల రేఖా యాదగిరి, ఉప సర్పంచ్ అత్తి భాస్కర్, ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### ....ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,15మే,ప్రభాతవార్త:



యువత స్వయం శక్తితో ఎదగాలని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విబూమ్ డ్రైక్లీనర్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. యువతకు ప్రభుత్వం అండగా ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బావిలలో పడి యువతి మృతి

త్రిపురారం ,15మే,ప్రభాతవార్త:

బావిలో పడి యువతి మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాబుసాయిపేట గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని గోపగాని స్వాతి(18) ఆదివారం ఉదయం గేదెలు మేపడానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా, సోమవారం ఉదయం మల్లకాండవ కృష్ణ వ్యవసాయ బావిలో స్వాతి మృతదేహం లభ్యం అయినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి గోపగాని యాదయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ గుండు శోభన్‌బాబు తెలిపారు.

## పార్టీ బలోపేతం కోసం ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు కృషి చేయాలి

తుంగతుర్తి 15 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాపన్‌బాయ్ తండా, గొట్టిపర్తి, రావులపల్లి గ్రామాల్లో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచనలతో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. బాపన్‌బాయ్ తండా నూతన అధ్యక్షుడిగా భూక్య సురేష్, గొట్టిపర్తి గ్రామ అధ్యక్షుడిగా చంద మహేష్, రావులపల్లి అధ్యక్షుడిగా నన్నెబోయిన వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

## వూర మధుకు ఆర్థిక సహాయం

పెద్దవూర, మే 15 ప్రభాతవార్త:



పెద్దవూర మండల కేంద్రంలో వార్డుమెంబర్ వూర మధు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని అతనికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రజింత్‌యాదవ్ అందజేశారు. వారితో పాటు పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, తిరుమలగిరిసాగర్ మండల ఎంపిపి అంగోతు భగవాన్‌నాయక్, మిట్టపల్లి శ్రీనివాస్, హైమద్‌ఆలీ, బిఆర్ఎస్ యువజన నాయకులు నడ్డి సత్యంయాదవ్, నడ్డి లక్ష్మయ్య, వూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి రూ.20వేల విరాళం అందజేసిన రంజిత్

పెద్దవూర, మే 15 ప్రభాతవార్త:

పెద్దవూర మండలం పోతునూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దుర్గమ్మ, ఎంపిటిసి తరి లక్ష్మమ్మ, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు రూ.20వేల విరాళాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ అందజేశారు. వారితో పాటు పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ మండల ఎంపిపి అంగోతు భగవాన్‌నాయక్, వెంకటయ్య, శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, హైమద్‌ఆలీ, బిఆర్ఎస్ యువజన నాయకులు నడ్డి సత్యంయాదవ్, నడ్డి లక్ష్మయ్య, శ్రీనివాసచారి, శంకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి

అర్వపల్లి 15 ప్రభాతవార్త

క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అంజిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి, నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు కనుకు శ్రీనివాస్, బైరబోయిన రామలింగయ్య, పుష్పాల శేఖర్, ఎంఈఓ బాలునాయక్, ఎంపిఓ ఉపేందర్, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై రేటికుంట లైన్మెన్ మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణికుంట విద్యుత్త్ లైన్మెన్ గుగులోతు రాంసింగ్(48) సోమవారం సాయంత్రం విధులు నిర్వర్తిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతున్న క్రమంలో ఎల్సి తీసుకొని కరెంట్ పోల్ ఎక్కి సరిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో త్రీవంగా గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రాంసింగ్ జనగామ జిల్లా దేవరుప్పల మండలం మాదాపురం తండాకు చెందిన వాసిగా తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసు నమోదు

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మైనర్ బాలికపై శాలిగౌరారం మండలం మనిమద్ది గ్రామానికి చెందిన మైనర్ యువకుడుతన అక్క సొంత గ్రామమైన పాలడుగు గ్రామానికి సోమవారం వచ్చాడు. గ్రామానికి చెందిన బాలిక ఇంట్లో ఉండగా యువకుడు ఇంట్లోకి ప్రవేశించి అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. బాలిక అన్న అదే సమయానికి రాగానే అదును చూసుకుని ఇంటి వెనుక నుండి పారిపోయాడు. మైనర్ యువతి బంధువులు మైనర్ బాలునిపై దాడి చేయడానికి ప్రయత్నించగా 100 నెంబర్‌కు ఫోన్ రాగానే మోత్కూర్ ఎస్ఐ ఏ.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలడుగు గ్రామానికి చెరుకొని దాడి చేయడానికి ప్రయత్నించిన బంధువులను చదరగొట్టి మైనర్ బాలుని మోత్కూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జరిగిన సంఘటనను ఫిర్యాదు ద్వారా స్వీకరించి మైనర్ బాలునిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మోత్కూర్ ఎస్ఐ ఏ.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలించే ప్రయత్నానానికి అడ్డుకట్ట

### -9 ట్రాక్టర్‌లను, 2 జేసీబీలను పట్టుకున్న ఎస్టీవో పోలీసులు

మోత్కూరు, ప్రభాతవార్త :

కొందరు అక్రమార్కులు అక్రమంగా మట్టిని తవ్వి తరలించే ప్రయత్నానానికి ఎస్‌టీవో పోలీసులు అడ్డుకట్ట వేశారు. సోమవారం సాయంత్రం గుట్టుచప్పుడు కాకుండా మట్టిని తరలించేందుకు వెళ్తున్న 9 ట్రాక్టర్‌లను, 2 జేసీబీలను ఎస్టీవో అధికారులు పట్టుకున్నారు. ఈ వాహనాలను స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



తిప్పర్తి, మే 15, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి కొనుగోలు రవాణా, అన్‌లోడింగ్ సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు తిప్పర్తి, చిట్యాల మండలంలో పర్యటించారు. తిప్పర్తి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పి.ఏ.సి.ఎస్ కొనుగోలు కేంద్రం సందర్శించారు. కొనుగోలు కేంద్రం నుండి సేకరించిన ధాన్యం రవాణా చేసేందుకు లారీలతో పాటు, ట్రాక్టర్‌లు కూడా వినియోగం చేస్తూ రవాణా, లోడింగ్ వేగంగా జరిగేలా తహశీల్దార్‌లు, పౌరసరఫరాల డిటిలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రం నుండి రవాణా, మిల్లు వద్ద అన్‌లోడింగ్ చేయటకు నల్లగొండ రామ్‌లక్ష్మణ్ రైస్‌మిల్లులో ఉన్న గోదాంలో నిల్వతో పాటు తిప్పర్తి మార్కెట్ కమిటిలో గోదాంను కేటాయించి అన్‌లోడింగ్ ఏర్పాటు ప్రారంభించారు. మిల్లు వద్దనే కాకుండా మార్కెట్ యార్డు గోదాం కేటాయింపుతో ధాన్యం అన్‌లోడింగ్ త్వరగా జరుగుతుందని ఆయన తెలిపారు. చిట్యాల మండలంలో పలు గ్రామాలలో రైస్ మిల్లులు అధనపు కలెక్టర్ తనిఖీ చేసి లారీలు నుండి ధాన్యం దింపుకునే ప్రక్రియను పరిశీలించారు. చిట్యాల మండలంలో చిట్యాల గ్రామంలో హనుమాన్ రైస్ మిల్లు, వెంకటేశ్వర రైస్ మిల్లు, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, వని పాకల గ్రామంలో వరలక్ష్మి రైస్ మిల్లు, వట్టిమర్తి గ్రామంలో ఉదయ్ రైస్‌మిల్, సిద్దార్థ రైస్‌మిల్ తనిఖీ చేశారు. ధాన్యం అన్‌లోడింగ్ త్వరగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. అధనపు కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ జయచంద్రరెడ్డి, జిల్లా పౌరసరఫరాల డి.యంనాగేశ్వర్‌రావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, తిప్పర్తి తహశీల్దార్ కృష్ణయ్య, పౌరసరఫరాల ఆర్.ఐ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భాదితుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి

నల్లగొండ టౌన్, మే 15 ప్రభాతవార్త : ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఎస్పీ కె. అపూర్వరావు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాధుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాధులపై పరిశీలించి వేగంగా స్పందించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాధుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భాదితుల ఫిర్యాధులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# తూకంలో మోసం తరుగు పేరుతో కోత విధించిన ఉపేక్షించేది లేదు



## మిల్లర్లకు అదనపు కలెక్టర్ హెచ్చరిక

భువనగిరి, ప్రభాతవార్త : మిల్లర్లు ధాన్యం తూకంలో మోసం చేసిన తరువు తీసిన రైతుల నుండి ఫిర్యాదులు అందినట్లయితే చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ డీ.శ్రీనివాస్‌రెడ్డి మిల్లర్లను హెచ్చరించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్ళు కొనసాగుతున్న తరీఉపై రైస్ మిల్లర్లతో, జిల్లా యంత్రాంగంతో అదనపు కలెక్టర్ డీ.శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. తూకం వేసిన ధాన్యం ట్యాబబ్ ఎంటర్ చేసి రైతుకు డబ్బులు చెల్లించాల్సిందేనని అన్నారు. రైస్ మిల్లర్లు తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని, ధాన్యం దిగుమతిలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు ధాన్యమును ఆరబెట్టి, తూర్పార బట్టి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు, టెక్నికల్ సిబ్బంది ఎలాంటి అలసత్వం చూపినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను మిల్‌పాయింట్‌కు పంపకుండా సెంటర్ నిర్వాహకులు పరిష్కరించాలని తెలియజేశారు. తూకం వేసిన వడ్లను ఏ రోజుకా రోజు కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లర్లు కూడా ధాన్యాన్ని ఏ విధమైన కొర్రీలు పెట్టకుండా తరుగు తీయకుండా జాప్యం లేకుండా దిగుమతి చేసుకుని అవకతవకలు జరగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఏ విధమైన సమస్యలు వచ్చినా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఎస్‌వో శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, డీసీవో పరిమళా దేవీ, డీఏవో అనురాధ, ఇతర అధికారులతో సమావేశమై సీజన్ సజావుగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



## ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి

# భూ బాధితులను ఆదుకోవాలి

- ఎమ్మెల్యే స్వార్థంతో అలైన్మెంట్‌ను మార్చడం లేదు
- బిజేపీ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి



భువనగిరి, ప్రభాతవార్త : ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చి భూ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజేపీ రాష్ట్ర నాయకులు గూడూరునారాయణరెడ్డి డిమాండ్ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డులో అనేకమంది పేద రైతులు భూములు కోల్పోతున్నారని తద్వారా వారు బతుకు కోల్పోయి ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయగిరి గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులు తీవ్రమైన ఆవేదనతో విన్నవించుకున్నారని అన్నారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ .. భూ బాధితులు న్యాయం కోసం ఎన్ని ఆందోళనలు ధర్నాలు చేసిన స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోక స్వార్ధంతో అలైన్మెంట్‌లు మార్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. భూ బాధితుల బాధలను వినకుండా ముద్దు నిద్రపోతూ రైతులను ఎమ్మెల్యే దగా చేస్తున్నారని నిశితంగా విమర్శించారు. తక్షణమే త్రిపుర అలైన్మెంట్ రోడ్డును మార్చేలా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రింగ్ రోడ్డులో భూములు కోల్పోయి పండుగ కూడా చేసుకోలేక తీవ్రమైన ఆందోళనలో భూభాధితులు ఉన్నారని నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ తమ స్వార్ధ రాజకీయాల కోసం అన్నం పెట్టే రైతన్నల భూములను గుంజుకుంటూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి తక్షణమే చొరవ తీసుకుని అలైన్మెంట్‌ను మార్చించకపోతే రహదారి గ్రామ దేవతల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు అవిశెట్టి పాండు బొజ్జ శివ, బొజ్జ నవీన్, భాను, భిక్షపతి, గడ్డమీది మల్లేష్, కోటాల అనిల్, ఐలయ్య, అవిశెట్టి నరసింహా, రమేష్, జహంగీర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు ఇలకట్టు కర్ణాకర్ ఆహ్వాన మేరకు భువనగిరి మున్సిపల్ రాయగిరి గ్రామంలో సోమవారం జరుగుతున్న దురమ్మ పండుగ జాతరకు బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలో పాలొన్న తదనంతరం నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి తిబ్రుల్ ఆర్ భూ బాధిత కుటుంబాలలో జరిగే పండుగకు వెళ్లగా భూములు కోల్పోతూ పండుగ చేసుకోలేక పోతున్నామని నారాయణ రెడ్డితో ఏడుస్తూ చెప్పగా ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకునే అవసరం ఉందని, రీజనల్ రింగ్ రోడ్డు భూ బాధితుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కు పోతుందని, పుట్టిన ఊరు కనుమరుగయ్యే పరిస్థితి ఉన్న మీ స్వార్థం కోసం, సొంత ప్రయోజనాల కోసం ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్ మెంట్ మార్చకుండా మొద్దు నిద్ర పోవడం ఎమ్మెల్యేకి తగదని, మీ భూములను కాపాడుకొని వాటి విలువలు పెంచుకుం టున్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, పిట్ట కథలు చెబుతూ రైతులను మోసం చెయ్యకుండా వెంటనే మున్సిపల్ కౌన్సిల్‌తో తీర్మానం చేయిం, రాయగిరి నుండి ఉన్న ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్‌ని మార్చేలా జిల్లా కలెక్టర్, ఆర్డివోకి ఆదేశాలు ఇప్పించాలని అన్నారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అలైన్ మెంట్ మార్చకుండా భూ బాధిత రైతుల కుటుంబాలను పండుగ పూట ఎడిపిస్తూ మీ స్వార్ధానికి బలి చేస్తున్నందుకు రాయగిరి దురమ్మ, కట్ట మైసమ్మ, నల్ల పోచమ్మల ఆగ్రహానికి మీరు గురి కాక తప్పదని శేఖర్ రెడ్డిని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు అవిషెట్టి పాండు, బొజ్జ శివ, బొజ్జనవీన్,భాను, బొజ్జ బిక్షపతి ,గడ్డమీది మల్లేష్, కోటాల అనిల్,తెల్జురీ అయిల య్య, అవిషెట్టి నర్సింహా, రమేష్, జహంగీర్, కార్తిక్ పాలొన్నారు.

